
మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక




ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 91 | ఆదివారం 16 మార్చి 2025 | మంగళవారం 1 ఏప్రిల్ | వెల : 2-00



# ఏపీ సర్కార్ కీలక ప్రకటన

**ఆ 51 మండలాలు.. కరువు**

**37 మండలాల్లో తీవ్రమైన కరువు ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడి**

**14 మండలాల్లో కరువు ప్రభావం**

స్వర్ణసాగరం అమరావతి

గత ఏడాది ఏపీలో సాధారణ స్థాయిలో కూడా వర్షాలు పడలేదు.. అయితే గత జగన్ ప్రభుత్వం మాత్రం కరువు మండలాలను ప్రకటించడంలో నిర్లక్ష్యం చేసింది. మొక్కుబడిగా కరువు మండలాలను ప్రకటించి చేతులు దులుపుకుంది. రైతుల ఇబ్బందులను, స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం కరువు మండలాలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే కరువు మండలాలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ - మిగతా3లో



ప్రాణత్యాగానికైనా

# సిద్ధమే

- ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ
- అల్లర్లను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి
- అలాంటి వారి ఉచ్చులో పడవద్దు
- బెంగాల్ ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుంది
- రాష్ట్రంలోని మతసామరస్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరు
- అన్ని మతాలను పరిరక్షించేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధం





# చట్టబద్ధపాలన లేదు



- ఏపీలో కక్ష రాజకీయాలకు బలవుతున్న బడుగు, బలహీన వర్గాలు
- "రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి
- వైఎస్సార్‌సీపీ కార్యకర్తలమీద, నాయకులమీద దాడులు పరిపాటిగా మారాయి
- రక్షణ కల్పించాల్సిన పోలీసుల్లో కొందరు అధికారపార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారు
- రాష్ట్రంలో వ్యక్తుల భద్రతకు భరోసా లేని పరిస్థితులు నెలకొన్నాయి

స్వర్ణసాగరం గుంటూరు

కూటమి పాలనలో రాజకీయ ఆధిపత్యం కోసం టీడీపీ చేస్తున్న అరాచకాలను, అఘాయిత్యాలను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మళ్లీ పగడ విప్పిన ఫ్యాక్షన్ రాజకీయానికి.. తాజాగా రాప్తాడులో బలైన వైఎస్సార్సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య ఉదంతంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. ఏపీలో చట్టబద్ధపాలన లేదు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలమీద, నాయకులమీద దాడులు పరిపాటిగా మారాయి. రక్షణ కల్పించాల్సిన పోలీసుల్లో కొందరు అధికారపార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారు. రాష్ట్రంలో వ్యక్తుల భద్రతకు భరోసా లేని పరిస్థితులు నెలకొన్నాయి. బడుగు, బలహీన వర్గాల వారిని కక్ష రాజకీయాలకు బలిచేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారాయన. రామగిరి మండల ఉప ఎన్నికల్లో జరిగిన అరాచకాల వెనుక పోలీసుల వైఫల్యం తీవ్రంగా ఉంది. రామగిరిలో వైఎస్సార్‌సీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు టీడీపీ నేతల దౌర్జన్యాలతో భయభ్రాంతులకు గురై ఎన్నికలను బహిష్కరించారు. అయినా పోలీసులు అధికార పార్టీకి వంతపాడుతూ పైగా వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేయడం దుర్మార్గం. లింగమయ్య కుటుంబానికి అండగా.. .. కురబ లింగమయ్య హత్యను - మిగతా3లో



# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

- వరంగల్ అగ్ర నేత రేణుక మృతి
- వారం రోజుల వ్యవధిలో ఇద్దరు అగ్రనేతల్ని కోల్పోయింది.
- దంతెవాడ జిల్లాలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య భీకర ఎదురుకాల్పులు
- ఆపరేషన్ కగార్ పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్

# సీఎం చంద్రబాబు మరో కీలక నిర్ణయం..

**కుప్పం గంగమ్మ టెంపుల్ పాలకమండలి ఆలయ కమిటీ నియామకం**


**చైర్మన్‌తో కలిపి 11 మందితో కమిటీని ఏర్పాటు**

**బీఎంకే రవిచంద్ర బాబు చైర్మన్‌గా, మరో 10 మందిని సభ్యులు**

**చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమైన టెంపుల్ కావడంతో స్వయంగా కమిటీని ఎంపిక చేశారు.**

స్వర్ణసాగరం కుప్పం

కుప్పం గంగమ్మ టెంపుల్ పాలకమండలి కమిటీని సీఎం చంద్రబాబు నియమించారు. చైర్మన్‌తో కలిపి 11 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. బీఎంకే రవిచంద్ర బాబు చైర్మన్‌గా, మరో 10 మందిని సభ్యులుగా నియమించారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రెండేళ్ల పాటు కుప్పంలో రవిచంద్ర అన్నా క్యాంటీన్‌ను నిర్వహించారు. గత జగన్ ప్రభుత్వ దాష్టీకాలను ఎదిరించి అన్నా క్యాంటీన్‌ను రవిచంద్ర నిర్వహించారు. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమైన టెంపుల్ కావడంతో - మిగతా3లో



# విచారణకు కాకాణి డుమ్మా..రావాల్సిందే అన్న పోలీసులు



స్వర్ణసాగరం నెల్లూరు

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు. పొదలకూరు మండలంలో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో ఈరోజు (సోమవారం) విచారణకు కాకాణి డుమ్మా కొట్టారు. దీంతో మరోసారి నోటీసులు ఇచ్చిన పోలీసులు.. రేపు (మంగళవారం) విచారణకు రావాలని ఆదేశించారు. నోటీసులు ఇచ్చేందుకు హైదరాబాద్‌లోని కాకాణి ఇంటికి వెళ్లారు పోలీసులు. అయితే మాజీ మంత్రి అందుబాటులో లేకపోవడంతో బంధువులకు నోటీసులు ఇచ్చారు. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని.. లేకపోతే చట్టపరంగా చర్యలు ఉంటాయని పోలీసు అధికారులు హెచ్చరించారు.కాగా.. కాకాణి కేసు రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. అక్రమమైనింగ్ కేసును పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. రెండు రోజుల క్రితం కాకాణిని అరెస్ట్ చేస్తారని ప్రచారం జరిగింది. తనను ఏమీ చేయాలేరు.. అక్రమ కేసులు బనాయించినా జైలుకు వెళ్లేందుకు సిద్ధమన్న కాకాణి.. ఆ తరువాత కనిపించకుండా పోయారు. ఈ కేసులో కాకాణితో పాటు ఐదుగురు నిందితులు కూడా పరారీలో ఉన్నారు. ఈరోజు ఉదయం 11 గంటలకు డీఎస్పీ ఆఫీసులో విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చేందుకు కాకాణి ఇంటికి వెళ్లారు పోలీసులు. - మిగతా3లో

# పల్లెల్లో పనుల సందడి



- అభివృద్ధి దిశగా గ్రామాల పరుగు •గ్రామాలకు వీడిన ఐదేళ్ల గ్రహణం
- •పది నెలల్లోనే మారిన ముఖచిత్రం •ఉపాధిలో రూ.10 వేల కోట్ల వ్యయం
- •గ్రామాల్లో 26 వేల మినీ గోకులాలు •4 వేల కి.మీ. సిమెంట్ రోడ్ల నిర్మాణం
- •పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో వినూత్న మార్పులు తెచ్చిన ప్రభుత్వం
- •2028 నాటికి మొత్తం 90 లక్షల కుటుంబాలకు ఇంటింటికీ కొళాయి నీరు
- •కేరళ ఆదర్శంగా పవన్ ప్రణాళికలు

# ఇక ఏడాదికి రెండు సార్లు పరీక్షలు



**న్యూఢిల్లీ :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్-సీబీఎస్ఈ విద్యార్థులకు షాకిచ్చేలా నిర్ణయాన్ని ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి 10 నుంచి ఇంటర్ వరకు కొత్త సిలబస్‌ను విడుదల చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులు మారిన పాఠాలను బోర్డు అకాడమిక్ వెబ్ సైట్‌లో చూడవచ్చు. అయితే 10వ తరగతి విద్యార్థులకు ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి సీబీఎస్ఈ కొత్త సిలబస్‌ను ముద్రించినట్టు తెలిపింది. ఇకపై పదో తరగతి పరీక్షలు ఏడాదికి రెండుసార్లు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి ఒకసారి, ఏప్రిల్‌లో మరోసారి విద్యార్థులు పరీక్షలు రాసే అవకాశాన్ని కల్పిస్తున్నట్టు తెలిపింది. 2026 ఫిబ్రవరి 17న బోర్డు ఎగ్జామ్స్ రాయాల్సి ఉంటుందని తెలిపింది. పదో తరగతి పరీక్షలో 80 మార్కులకు ఉంటుంది. మిగిలిన 20 మార్కులు అంతర్గత మదింపుకు ఆధారంగా కేటాయిస్తారు. ప్రతి పరీక్షలో కనీసం 33 మార్కులు విద్యార్థులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఒకప్పుడు మార్కులు ఇచ్చేవారు. దానికి అనుగుణంగా 9 పాయింట్ల గ్రేడ్ విధానాన్ని అమలు చేయనుంది. ఇంటర్‌లో 9 పాయింట్ల గ్రేడ్ విధానం అమలుకానుంది. ఇంటర్ విద్యార్థులకు మాత్రం ఏడాదికి ఒక్కసారి పరీక్షలు రాయనున్నారు. సీబీఎస్ఈ ఇంటర్ సెకండ్ ఇయర్ బోర్డు పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 17 నుంచి ప్రారంభమవుతాయని తెలిపింది. దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు హాజరవుతారని బోర్డు ఓ అంచనా వేసింది. 9 నుంచి ఇంటర్ వరకు అకాడమిక్ కంటెంట్, పరీక్షల సిలబస్, అభ్యసన ఫలితాలు, సిఫార్సు చేసిన బోధనా పద్ధతులు, పాఠ్య ప్రణాళిక సమగ్ర మార్గదర్శకాలను అందిస్తుందని డైరెక్టర్ వెల్లడించారు. భాషా సబ్జెక్టులపై స్పష్టత ఇచ్చింది సీబీఎస్ఈ. టెన్త్‌లో ఇంగ్లీష్ లేదా హిందీ భాషలను ఎంచుకోవాలని స్పష్టం చేసింది. తొమ్మిది లేదా 10వ తరగతిలో ఈ రెండు భాషల్లో ఒక దాన్ని విద్యార్థులు ఎంచుకోవాలి. ఈ మార్పులు విద్యార్థులు తమ ఆలోచనా సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. అలాగే ఆవిష్కరణాత్మకంగా, సృజనాత్మకంగా, సాంకేతికంగా కూడా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందన్నది బోర్డు మాట. ఇంటర్ ఫస్టియర్ పరీక్ష తర్వాత బోర్డు ఉత్తీర్ణత పత్రాలను జారీ చేయదు. విద్యార్థులు రెండో పరీక్షకు హాజరు కాకపోతే 11వ తరగతి ప్రవేశానికి డిజిలాకర్ ద్వారా అందించిన పని తీరు వివరాలు ఉపయోగించుకోవాలి. రెండో పరీక్ష ఫలితం వచ్చిన తర్వాతే ఉత్తీర్ణత సర్టిఫికెట్లు జారీ చేస్తారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో విజయం సాధించిన వారిని 12వ తరగతిలో చేర్చుకోవచ్చు. కాకపోతే సెకండ్ ఇయర్ పరీక్షా ఫలితాల ఆధారంగా వారి ప్రవేశాలను ఖరారు చేస్తామన్నారు. బోర్డు పరీక్షల కోసం పాఠశాలలు అభ్యర్థుల జాబితాలను సమర్పించినప్పుడు పరీక్ష ఫీజును అప్పుడు డిసైడ్ చేస్తామన్నారు. నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్- 2023లోని సిఫార్సుల ప్రకారం విభిన్న అభ్యసన అవసరాలను తీర్చడానికి సరళమైన బోధనా పద్ధతులను అమలు చేయాలని పాఠశాలలకు సీబీఎస్ఈ సూచించింది. అభ్యసనను మరింత ఆకర్షణీయంగా- అర్థవంతంగా చేయడానికి పాఠశాలలు ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, విచారణ-ఆధారిత విధానాలు, సాంకేతిక ఆధారిత విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రస్తావించింది.

## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్..



**రాయ్‌పూర్ :** మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు అగ్రనేతల్ని కోల్పోయింది. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు జరిగిన భారీ ఎదురుకాల్పుల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రెస్ టీమ్ ఇన్‌ఛార్జ్ మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక మరణించారు. దంతెవాడ- బీజాపూర్ బోర్డర్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే నిఘా వర్గాల సమాచారంతో జవాన్లు దండకారణ్యంలో కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 9గంటల సమయంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ- బీజాపూర్ బోర్డర్ తుపాకుల మోతతో దద్దరిల్లింది. దంతెవాడ జిల్లాలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య సోమవారం భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక అలియాస్ చైతే అలియాస్ సరస్వతి మరణించినట్లు దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ అధికారికంగా ప్రకటించారు. రేణుక తెలంగాణలోని వరంగల్ జిల్లా జనగామ నివాసి. ఆమె తలపై రూ.25లక్షల రివార్డ్ ఉన్నట్లు చెప్పారు. కాల్పుల అనంతరం, ఆటోమెటిక్ ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్‌తో పాటు మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.
కాగా, ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటి వరకు 135మంది మావోయిస్టులు మృతి చెందగా.. గతేడాది 219మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.
ఈ ఏడాది జనవరిలో భద్రతా సిబ్బందిని లక్ష్యంగా మావోయిస్టులు జరిపిన దాడుల్లో ఎనిమిది మంది మరణించారు. అదే నెల చివర్లో.. కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు.
ఫిబ్రవరిలో బీజాపూర్ జిల్లాలోనే జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు.
బీజాపూర్-దంతెవాడ సరిహద్దుల్లోని.. గంగలూరు పరిధి ఆండ్రి దండకారణ్యంలో మార్చి 20వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది మావోయిస్టులు, ఓ డీఆర్‌జీ జవాన్ రాజు మరణించారు. అదే రోజున కాంకేర్ జిల్లా ఛోటెబేథియా కోరోస్కోడ్ గ్రామంలో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు.
మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా ఆపరేషన్ కగార్ పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది.

# పల్లెల్లో పనుల సందడి

**పల్లెల్లో ప్రగతి హరివిల్లులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వైసీపీ హయాంలో పడకేసిన పల్లె పాలన.. కూటమి హయాంలో పరుగులు పెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం పది నెలల కాలంలోనే గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి దిశగా నడిపిస్తోంది. జగన్ సర్కార్ ఐదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల కంటే మిన్నగా ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నేతృత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు పలు అభివృద్ధి పనులు చేపట్టి గ్రామీణ ప్రాంతాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నాయి. ఓవైపు పంచాయతీరాజ్, మరో వైపు గ్రామీణాభివృద్ధిశాఖలో అధికారులకు టార్గెట్లు పెట్టి గ్రామాలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నారు.**

**అమరావతి-స్వర్ణసాగరం**

ఐదేళ్లుగా అభివృద్ధి పనులు లేక వెలవెలబోయిన పల్లెసీమలకు మళ్లీ కళ వస్తోంది. సీసీ రోడ్లు, మినీ గోకులాలు, తాగునీటి కొళాయిలు, ఇతర పనులతో గ్రామాల్లో సందడి నెలకొంది. 15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులు చకచకా సాగుతున్నాయి. ఒకప్పుడు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో చేపట్టిన పనులు గత జగన్ పాలనలో నిర్వీర్యమయ్యాయి. ఇప్పుడు ఆ గ్రహణం వీడింది. సీఎం చంద్రబాబు చొరవ, స్వయంగా గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీసుకుంటున్న చర్యలతో పరిస్థితి మారుతోంది. ఐదేళ్లలో వైసీపీ సర్కార్ 884 కిలో మీటర్ల సిమెంట్‌రోడ్లను నిర్మిస్తే, ప్రస్తుత ప్రభుత్వం పది నెలల్లో ఐదు రెట్లు ఎక్కువగా, అంటే 4 వేల కిలో మీటర్ల మేరకు సిమెంట్ రోడ్లు నిర్మించింది. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా బలోపేతం చేసింది.
రూ.10వేల కోట్ల ఉపాధి నిధులు ఖర్చుచేసి తిరిగి గ్రామీణులకు 'ఉపాధి'ని సుస్థిరం చేసింది. ఉపాధి పథకం అమలులో ఒకప్పుడు ఏపీ నెంబర్ వన్ స్థానంలో ఉండగా, గత వైసీపీ హయాంలో అట్టడుగుకు చేరింది. అయితే, కూటమి ప్రభుత్వం తిరిగి 1వ స్థానాన్ని తిరిగి సాధించేందుకు అహర్నిశలూ కృషి చేసింది. గ్రామీణ పేదలకు ఆర్థికంగా అండదండలందించి మినీ గోకులాలను నిర్మించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చర్యలు తీసుకున్నారు. 10 నెలల్లోనే 26 వేల మినీ గోకులాలను నిర్మించారు. పంచాయతీ పాలనలో కేరళను ఆదర్శంగా తీసుకున్న పవన్ పక్కా ప్రణాళికలతో అభివృద్ధిని సాకారం చేస్తున్నారు.

**ఆర్‌జీఎస్‌ఏలో రెండో స్థానం**

గ్రామ పాలనను గాడిలో పెట్టేందుకు ఉపముఖ్యమంత్రి నేతృత్వంలోని పంచాయతీరాజ్‌శాఖ అధికారులు నిరంతరం శ్రమించారు. రాష్ట్రానికి చెందిన కేరళ కేడర్ ఐఏఎస్ అధికారి కృష్ణతేజ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టాక పంచాయతీరాజ్ శాఖ రూపు రేఖలను సమూలంగా మార్చారు. తాగునీరు, పారిశుధ్యం, రోడ్ల నిర్మాణాలతో పాటు 15వ ఆర్థిక సంఘానికి సంబంధించి జీపీడీపీ మార్గదర్శకాల ప్రకారం పనులు జరుగుతున్నాయి. 15వ ఆర్థిక సంఘం నిధులతో 35 వేలకు పైగా పనులు చేపట్టడం విశేషం. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్(ఆర్‌జీఎసఏ) అమల్లో మన రాష్ట్రం రెండో స్థానంలో నిలిచింది. ఒకప్పుడు 26వ స్థానంలో ఉన్న రాష్ట్రం.. పవన్ కల్యాణ్ చర్యలు, అధికారుల చొరవతో రెండో స్థానానికి చేరుకుంది. రాష్ట్ర వాటా చెల్లించడానికి ఇష్టం లేని జగన్ సర్కార్ గత ఐదేళ్లలో ఈ పథకం కింద ఒక్క పైసా కూడా నిధులు సాధించలేక పోయింది. ఈ పథకం ద్వారా శిక్షణా కేంద్రాలు, మౌలిక వసతులకు నిధులు రాకుండా ఆగిపోయాయి. తాజాగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారుల చొరవ, ఉపముఖ్యమంత్రి సిఫారసులతో తిరిగి ఈ పథకం కింద నిధులు విడుదలయ్యాయి. ఇదిలావుంటే, గతంలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 13,218 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించారు.

**పంచాయతీరాజ్‌లో సంస్కరణలు**

పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థలన్నీ ఒకే చోట ఉండాలని నిర్ణయించారు. జిల్లా స్థాయిలో జడ్పీ సీఈఓ, డీఎల్‌డీఓ, డీపీఓ, పీఆర్ ఇంజనీరింగ్ ఎస్ఈ కార్యాలయాలన్నింటినీ ఒకే కాంపౌండ్‌లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీంతో పాటు పంచాయతీరాజ్‌లోని అన్ని విభాగాల్లోనూ పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేశారు. తొలిసారి ప్రతి ఏటా డీపీసీ ఏర్పాటు చేసి పదోన్నతుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇక, ప్రతి ఇంటికీ కొళాయి నీరు ఇవ్వాలన్న సంకల్పంతో కేంద్రం తెచ్చిన 'జల్‌జీవన్ మిషన్' ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడంతో కేంద్రం నుంచి కేవలం రూ.2,254 కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. పైగా నీటి వనరులు లేని చోట కొళాయిలు ఏర్పాటు చేయడంతో ఆ నిధులు వృథా అయ్యాయి. దీనిపై అధ్యయనం చేసిన పవన్ కల్యాణ్.. తిరిగి ఈ పథకాన్ని మొదటి నుంచి ప్రారంభించారు. 2028 కల్లా మొత్తం 90 లక్షల కుటుంబాలకు ఇంటింటికీ కొళాయి నీరు అందించాలని సంకల్పించారు.

**ఏఐఐబీ పనులు తిరిగి ప్రారంభం**

రాష్ట్ర వ్యాప్తంగా ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టమెంట్ బ్యాంక్(ఏఐఐబీ) రుణం రూ.5 వేల కోట్లతో గత ప్రభుత్వం చేపట్టిన పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాల్సిన 30 శాతం వాటా ఇవ్వకపోవడం, ఏఐఐబీ విడుదల చేసిన నిధులను సైతం కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా ఇతర ప్రభుత్వ అవసరాలకు వాడుకోవడంతో పనులు నిలిచిపోయాయి. దీంతో ఏఐఐబీ కూడా రుణం నిలిపేసింది. కూటమి ప్రభుత్వం ఏఐఐబీ అధికారులతో ఉపముఖ్యమంత్రి చర్చించి వారిని ఒప్పించారు. ఈ ప్రాజెక్టును మళ్లీ గాడిలో పెట్టారు. గిరిజన ప్రాంతాల్లో ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూపు ప్రాంతాలకు కనెక్టివిటీ రోడ్లపనులు ప్రారంభించారు.

**పల్లె పండుగ!**

'పల్లె పండుగ' పేరుతో 4 వేల కిలో మీటర్ల మేరకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిధులతో సిమెంట్‌రోడ్ల నిర్మాణం చేపట్టింది. నాణ్యతతో కూడిన సిమెంట్ రోడ్లను నిర్మించారు. అదేవిధంగా 20,500 మినీ గోకులాలను నిర్మించి సరికొత్త రికార్డు సృష్టించారు. పశుగ్రాసం కోసం ఉపాధి నిధులను వ్యయం చేయడంలో ప్రభుత్వం ముందుంది. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 736 ఎకరాల్లో మాత్రమే పశు గ్రాసం అభివృద్ధి చేస్తే, పది నెలల్లో ప్రస్తుత ప్రభుత్వం 3 వేల ఎకరాల్లో పశుగ్రాసం అభివృద్ధి చేసింది. అదేవిధంగా కోటిన్నరకు పైగా మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయడం గమనార్హం.

**స్వర్ణ పంచాయతీ పోర్టల్**

గతంలో పంచాయతీల్లో పన్నుల వసూళ్ల వ్యవహారం వివాదంగా మారి పారదర్శకత లోపించింది. వసూలు చేసిన పన్నులు పంచాయతీల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించిన దాఖలాల్లేవు. దీనిని గమనించిన ప్రభుత్వం గ్రామాల్లో పన్నుల వసూళ్ల ప్రక్రియను ఆన్‌లైన్ చేస్తూ.. 'స్వర్ణ పంచాయతీ పోర్టల్'ను ప్రారంభించింది. పంచాయతీల పన్నుల వసూళ్లలో కూడా గత ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వం ముందంజలో ఉంది. గత ఏడాది రూ.618 కోట్లు పన్నులు వసూలు కాగా, ఈ పది నెలల్లో రూ.819 కోట్లు వసూలు చేశారు.

## 2029లోనూ మోదీనే ప్రధాని




**ముంబై:** దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఇంకా చాలా ఏళ్లు నాయకత్వం వహిస్తారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు. మోదీకి వారసుడిని అన్వేషించాల్సిన అవసరమే లేదని, 2029లోనూ మోదీని ప్రధానమంత్రిగా మనం చూస్తామని చెప్పారు. మోదీ సెప్టెంబర్‌లో రిటైర్‌మెంట్ కావాలనే ఆలోచనతో నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి మోహన్ భగవత్‌ను కలిసారని శివసేన (యూబీటీ)నేత సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలను ఫడ్నవిస్ కొట్టివేశారు. మహారాష్ట్ర నుంచి మోదీ వారసుడు వస్తారంటూ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలపై ఫడ్నవిస్ స్పందిస్తూ... "మోదీనే మా నేత. అలాగే ఆయన కొనసాగుతారు. మన సంస్కృతిలో తండ్రి బతికుండగా వారసుని గురించి మాట్లాడం. అది మొఘలుల సంస్కృతి. దానిపై (మోదీ వారసత్వంపై) చర్చించేందుకు ఇంకా సమయం రాలేదు" అని అన్నారు.

**భయ్యాజీ జోషి ఏం చేప్పారంటే?**

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను మోదీ కలుసుకోవడం, మహారాష్ట్ర నుంచి మోదీ వారసుడు ప్రధాని కానున్నారనే ఊహాగానాలపై ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత సురేష్ భయ్యాజీ జోషి స్పందించారు. అలాంటి సమాచారం ఏదీ తనవద్ద లేదని, అలాంటి సంభాషణలు జరిగినట్టు కూడా తనకు తెలియదని చెప్పారు. కోవిడ్ సమయంలో మోదీ అందించిన సేవలు, సంఘ్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్ జయంతికి స్వయంసేవక్‌గా ఆయన హాజరుకావడం చాలా చక్కగా ఉందని ప్రశంసించారు.

## 'అప్పుడు నీకు మామూలు "వెల్‌కమ్" ఉండదు'



ముంబై: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి శివసేన ఆగ్రహానికి గురైన స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రాకు మద్రాసు హైకోర్టు మద్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ తీర్పుపై కునాల్ కమ్రా షోలు చేసే స్టూడియో కూల్చివేసిన ఘటనలో అరెస్టై బెయిల్ పై విడుదలైన శివసేన పార్టీ యువసేన జనరల్ సెక్రటరీ నేత రాహుల్ కనాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కునాల్ కమ్రా బెయిల్ పై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామంటూనే.. కునాల్ కమ్రా మహారాష్ట్రకు వచ్చినప్పుడు గ్రాండ్ వెల్ కమ్ చెప్పేందుకు శివసేన సిద్ధంగా ఉందంటూ ప్రతీకార చర్య వ్యాఖ్యలు చేశారు. జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐతో మాట్లాడిన రాహుల్ కనాల్.. ' కునాల్ కమ్రాకు కోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం. ఈ తీర్పుతో కునాల్ కు ఊరట లభించింది. ఇది కేవల ఏప్రిల్ 7 వరకు మాత్రమే. ఆ తర్వాత కునాల్ చట్టపరమైన సమస్యలు తప్పవు. ఈ క్రమంలో ముంబైకి రాక తప్పదు. అప్పుడు నేను కునాల్ గ్రాండ్ వెల్ కమ్ ఏర్పాటు చేస్తా.. అది కూడా శివ సేన స్టైల్ లోనే ఉంటుంది. ప్రస్తుతం తమిళనాడులో ఉన్న కునాల్ కు అక్కడ ఎవరు రక్షణ కల్పిస్తున్నారన్నది అనవసరం. షిండే పై చేసిన వ్యాఖ్యలకు గాను ముంబైకు కునాల్ తప్పకుండా రావాల్సి ఉంటుంది. అప్పుడు అతని మామూలు ' వెల్ కమ్' ఉండదు' అంటూ కామెంట్స్ చేశారు. అంతకుముందు తాను విచారణకు హాజరుకావడానికి కొంత సమయం కావాలని ముంబై పోలీసుల్ని కునాల్ కమ్రా కోరగా దాన్ని వారు నిరాకరించారు. అయితే తనకు ప్రాణ హాని ఉందంటూ మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు కునాల్ కమ్రా. ఈ కేసులో కునాల్ కమ్రాకు గత శుక్రవారం మధ్యంతర ముందస్తు బెయిల్ ఇచ్చింది హైకోర్టు. ముంబైలోని హాబిటాట్ స్టూడియో(ల జరిగిన ఈవెంట్‌లో కునాల్ కమ్రా ఓ షో చేస్తూ ఏక్‌నాథ్ షిండేను ద్రోహిగా వర్ణించడంతో షిండే శివసేన యువ విభాగం భగ్గుమంది. కునాల్‌కు ఫోన్లు చేసి బెదిరింపులకు దిగింది. అదే టైంలో.. హాబిటాట్ స్టూడియోపై దాడికి దిగి విధ్వంసానికి పాల్పడింది. ఈ కేసులో రాహుల్ కనాల్ తో పాటు 11 మందిని అరెస్టు చేయగా, వారికి బెయిల్ కూడా లభించింది.

## ఎవరీ నిధి తివారీ? ఏకంగా ప్రధాని మోదీ ప్రైవేట్ కార్యదర్శిగా

# యువ ఐఎఫ్ఎస్ అధికారిణి!





ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేట్ సెక్రటరీగా నిధి తివారీని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్(డీవోపీటీ) ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర క్యాబినేట్ నియమకాల కమిటీ ఆమె నియామకాన్ని ఆమోదించింది. 2014 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ అధికారిణి జనవరి 6, 2023 నుంచి ప్రధానమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. అంతకుముందు 2022లో పీఎంవోలో అండర్ సెక్రటరీగా చేరారు. గతంలో ఆమె విదేశాంగ మంత్రిత్వ శాఖలో అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో పనిచేశారు. ఈ నేపథ్యంలోనే ఆమె మోదీ ప్రైవేట్ కార్యదర్శిగా నియామకం జరిగింది. ఇక తివారీ పీఎంవోలో మూడు సంవత్సరాలకు పైగా పనిచేశారు. 2013లో సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి ముందు, ఆమె వారణాసిలో అసిస్టెంట్ కమిషనర్ (వాణిజ్య పన్ను విభాగంలో)గా పనిచేశారు. ఆ తర్వాత ఆమె ఉద్యోగంతో పాటు 2014 సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమై.. 96వ ర్యాంక్ సాధించారు. ప్రస్తుతం నిధి ఈ పీఎంవోలో ప్రధానమంత్రి కార్యాలయం-పీఎంలో డిప్యూటీ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇదిలా ఉండగా, పీఎంవోలో చేరడానికి ముందు నిధి తివారీ విదేశాంగ మంత్రిత్వశాఖలోనూ పని చేశారు. ఆమె నిరాయుధీకరణ, అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో ఉద్యోగం చేశారు. భారత్‌కు అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపరచడంలో నిధి తివారీకి ఉన్న నైపుణ్యమే పీఎంవోలో కీలకపాత్ర పోషించే స్థాయికి చేరుకున్నారనేది అధికారిక వర్గాల సమాచారం. కాగా, ప్రధానమంత్రికి ఇప్పటివరకు ఇద్దరు ప్రైవేట్ కార్యదర్శులు ఉండగా..ఒకరు వివేక్ కుమార్ మరొకరు హార్దిక్ సతీశ్చంద్ర షా..ఇప్పుడు మూడో ప్రైవేట్ సెక్రటరీగా నిధి అగర్వాల్ నియామకం అయ్యారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఈసారి కడపలో మహానాడు

**కుప్పం యలమంచిలి/అనకాపల్లి**

యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురంలో జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై జూన్ నుంచి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పెన్షన్లు, అన్నక్యాంటీన్, స్టీల్ సిటీ, ఎన్టీపీసీ, బల్క్ డ్రగ్ పార్కు వంటి విజయగాధలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. చేసిన పనులు చెప్పుకోకపోతే ప్రత్యర్థులు చెప్పే అబద్ధాలు జనంలోకి వెళతాయని, ఈ విషయంలో పార్టీ కేడర్ అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఇటీవల నేను ఢిల్లీలో ఒక ఫంక్షన్ కు వెళ్లాను. అక్కడ మన సభ్యత్వం గురించే చర్చ జరుగుతోంది. మేం 5 లక్షలు కూడా చేయలేకపోతున్నాం, మీరు కోటి సభ్యత్వాలు ఎలా చేశారని అడిగారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు హయాం నుంచి సభ్యత్వం మనకు ఒక ఎమోషన్. యలమంచిలి నియోజకవర్గంలో 41 వేల సభ్యత్వాలు నమోదు చేసినందుకు అభినందనలు. యువగళం పాదయాత్రలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించాలని ఇక్కడ కార్యకర్తలు నాకు చెప్పారు. బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ, సోషల్ మీడియా, సభ్యత్వ నమోదులో మెరుగైన పనితీరు కనబర్చిన వారి వివరాలను ఆన్ లైన్ లో పెట్టా. ఎవరు పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు ఈ విధానం అమలుచేస్తున్నాం. టీడీపీలో కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇస్తాం. ఈ విషయంలో క్లారిటీతో ఉన్నాం. కష్టపడి పార్టీకోసం పనిచేయండి. ప్రస్తుత మన ప్రభుత్వం ఐదేళ్లు ఉంటుంది. తొలిసారి అవకాశం రాకపోయినా మూడు విడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం. అధైర్యపడవద్దు అని లోకేశ్ చెప్పారు.

**అలకలు మాని పార్టీ కోసం పనిచేయండి...**

మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలి. మే నెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నాం. ఈలోగా కుటుంబ సాధికార సమితులు, బూత్, క్లస్టర్ కమిటీలు, అనుబంధ సంఘాలు, జిల్లా కమిటీల నియమకాన్ని పూర్తి చేస్తాం. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతాం. పార్టీ కేడర్ అంతా ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలి. జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే నేను ఎక్కువగా పోరాడుతుంటాను. సమస్యలపై నిర్ణయం తీసుకునే వరకు అందరం కూర్చుని చర్చిద్దాం. ఒకసారి నిర్ణయం తీసుకున్నాక అందరం కలిసి పనిచేయాల్సిందే. అలకలుమాని నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి.

**ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తాం...**

ఇకపై పార్టీలో నిరంతరం యువరక్తం నింపాలని నిర్ణయించాం. యువత రాజకీయాల్లోకి రావాలి. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నాం. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్ బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలి. పార్టీలో కరడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారు. ఎన్నో కేసులుపెట్టి హింసించారు. హోంమంత్రి అనితపై కూడా 23 కేసులు ఉన్నాయి. పాదయాత్ర సమయంలో పోలీసులు నాకు సెక్యూరిటీ అడిగితే ఇవ్వలేదు. ఇప్పుడు వద్దంటే వస్తున్నారు. రామతీర్థం వెళ్లడానికి బాబు గారు విశాఖ ఎయిర్ పోర్టుకు వస్తే రోడ్డుకు అడ్డుగా పొక్లయినర్లు పెట్టారు. పాదయాత్ర సమయంలో నా స్టూల్, మైక్ లాక్కున్నారు. ఈరోజు టైం బాగుంది కదా అని గతాన్ని మర్చిపోవద్దు. కుటుంబంలో మాదిరి పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలు ఉంటాయి. పరిష్కరించుకొని ముందుకు సాగాలి.

**ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లండి...**

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే ఫస్ట్. కేడర్ కార్యాలయాలకు వెళ్లి చట్టపరంగా పరిష్కరించరించగలిగిన సమస్యలను



స్థానికంగా పరిష్కరించేందుకు చొరవచూపాలి. మే నెల నుంచి ప్రతిరోజూ 300 మందికి చొప్పున పార్టీ కేడర్ కు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తాం. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించుకోవాలి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు అయింది. మరో రెండు నెలల్లో మహానాడు నిర్వహించుకోబోతున్నాం. ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయి. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్ చార్జి ప్రతి వారం కూర్చుని మాట్లాడుకోవాలి. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే. ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లాలి అని మంత్రి లోకేశ్ కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్యకర్తలను మంత్రి అభినందించారు. సభ్యత్వం, మన టీడీపీ, భవిష్యత్తుకు గ్యారంటీ వంటి అంశాల్లో అవార్డు అందుకున్న ధర్మాల ఆదిరెడ్డి అనే కార్యకర్తను ప్రత్యేకంగా అభినందించారు.

**తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటాం...**

ఈ సమావేశంలో పలు సమస్యలను కార్యకర్తలు మంత్రి లోకేశ్ దృష్టికి తెచ్చారు. వైసీపి సర్పంచ్ లతో పాటు 10 శాతం వైసీపీ వారు కూడా టీడీపీ సభ్యత్వ కార్డులు తీసుకున్నారని తెలిపారు. అచ్యుతాపురం సెజ్ కు సంబంధించి ఆర్ అండ్ ఆర్ లో ఇంకా 200 మందికి స్థలాలు ఇవ్వలేదని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని విన్నవించారు. ఉపాధి హామీ, నీరు–చెట్టు బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని కోరారు. ఉపాధి హామీ, నీరు–చెట్టు బిల్లులు, తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేశ్ కార్యకర్తలను సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి ప్రగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**అలకలు వద్దు.. కష్టపడి పనిచేయండి**

అందరం కలిసి పోరాడి ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర తిరిగి రాశామని..164 స్థానాలు కైవసం చేసుకున్నామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం యలమంచిలి నియోజకవర్గంలో కార్యకర్తలు, నేతలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. జూన్ నుంచి మనం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తకే అగ్రతాంబూలమని, ఆ తర్వాతే ఎవరైనా అని స్పష్టం చేశారు. తొలిసారి అవకాశం రాకపోయినా మూడు విడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని, అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. అలకలుమాని పార్టీ కోసం పని చేయాలని కోరారు.

- ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్
- కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని హామీ
- భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలసికట్టుగా ముందుకుసాగాలని సూచన
- జూన్ నుంచి పార్టీ సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు
- 3సార్లు ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న ఆదిరెడ్డికి ప్రత్యేక అభినందన
- అలకలు వద్దు.. కష్టపడి పనిచేయండి
- ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయి

మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. మే నెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నామని తెలిపారు. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతామన్నారు. పార్టీ కేడర్ అంతా ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలన్నారు. జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే తాను ఎక్కువగా పోరాడుతుంటానని వెల్లడించారు. ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తామన్నారు. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నామన్నారు. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్‌బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలని తెలిపారు. పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారని.. ఎన్నో కేసులుపెట్టి హింసించారన్నారు.

ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్‌చార్జి ప్రతివారం కూర్చుని మాట్లాడుకోవాలని సూచించారు. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే అని తెలిపారు. తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ సర్పంచ్‌లతో పాటు 10 శాతం వైసీపీ వారు కూడా టీడీపీ సభ్యత్వ కార్డులు తీసుకున్నారని అన్నారు. తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేష్ తెలిపారు.

ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఇవాళ అనకాపల్లి జిల్లాలో పర్యటించారు. ఎలమంచిలి నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

చంద్రబాబు 35 ఏళ్ల కిందట హెరిటేజ్ అనే విత్తనం నాటారని, మా ఖర్చుల కోసం మేం రాజకీయాలపై ఆధారపడం అని స్పష్టం చేశారు. కార్యకర్తలకు ఉపాధి కల్పించాలని, వారు తమ సొంత కాళ్లపై నిలబడాలని చంద్రబాబు అంటుంటారని లోకేశ్ గుర్తుచేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముకలాంటివారని, వారికి ప్రమాద బీమా మరింత పెంచుతామని స్పష్టం చేశారు.

చిన్న చిన్న మనస్పర్థలు వచ్చాయని అలగడం మంచిది కాదని నేతలు, కార్యకర్తలకు హితవు పలికారు. పార్టీలో విభేదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని, కలిసి పనిచేయాలని సూచించారు. తిట్టుకుందాం, కొట్టుకుందాం... కానీ విడాకులు అవుటాఫ్ కృశ్చన్ అంటూ వ్యాఖ్యానించారు. పార్టీలో నేనే నిరంతరం పోరాడుతుంటాను... పార్టీలో సంస్కరణలు తీసుకురావాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నాను అని వివరించారు. తప్పు అనిపిస్తే ఆఖరికి నన్నయినా నిలదీయొచ్చు... టీడీపీ అంటేనే కార్యకర్తల పార్టీ అని లోకేశ్ ఉద్ఘాటించారు. “చంద్రబాబు అరెస్ట్ బాధ నాలో ఇంకా ఉంది. మంచి రోజులు వచ్చాయని కష్ట కాలాన్ని మర్చిపోకూడదు. కూటమి ధర్మాన్ని నాయకులు, కార్యకర్తలు అందరూ పాటించాలి” అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# విచారణకు కాకాణి డుమ్మా..

## రావాల్సిందే అన్న పోలీసులు

**స్వర్ణసాగరం నెల్లూరు,**

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు. పొదలకూరు మండలంలో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో ఈరోజు (సోమవారం) విచారణకు కాకాణి డుమ్మా కొట్టారు. దీంతో మరోసారి నోటీసులు ఇచ్చిన పోలీసులు.. రేపు (మంగళవారం) విచారణకు రావాలని ఆదేశించారు. నోటీసులు ఇచ్చేందుకు హైదరాబాద్‌లోని కాకాణి ఇంటికి వెళ్లారు పోలీసులు. అయితే మాజీ మంత్రి అందుబాటులో లేకపోవడంతో బంధువులకు నోటీసులు ఇచ్చారు. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని.. లేకపోతే చట్టపరంగా చర్యలు ఉంటాయని పోలీసు అధికారులు హెచ్చరించారు.కాగా.. కాకాణి కేసు రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. అక్రమమైనింగ్ కేసును పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. రెండు రోజుల క్రితం కాకాణిని అరెస్ట్ చేస్తారని ప్రచారం జరిగింది. తనను ఏమీ చేయాలేరు.. అక్రమ కేసులు బనాయించినా జైలుకు వెళ్లేందుకు సిద్ధమన్న కాకాణి.. ఆ తరువాత కనిపించకుండా పోయారు. ఈ కేసులో కాకాణితో పాటు ఐదుగురు నిందితులు కూడా పరారీలో ఉన్నారు. ఈరోజు ఉదయం 11 గంటలకు డీఎస్పీ ఆఫీసులో విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చేందుకు కాకాణి ఇంటికి వెళ్లారు పోలీసులు. అయితే అక్కడ ఎవరూ లేకపోవడంతో గేట్లకు నోటీసులు అతికించారు.ఆ తరువాత కొద్దిసేపటికే తాను ఎక్కడికీ పారిపోలేదంటూ కాకాణి ఓ పోస్టు పెట్టారు. హైదరాబాద్‌లోని తన నివాసంలోనే ఉన్నానని.. కుటుంబ సభ్యులతో కలిసి



ఉగాది పండుగను చేసుకున్నట్లు సోషల్ మీడియాలో ఫోటోలు పోస్టు చేశారు. వెంటనే పోలీసులు హైదరాబాద్‌కు వెళ్లాగా.. సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. అక్కడ కూడా కాకాణి లేరని పోలీసులు గుర్తించారు. దీంతో ఆయన సమీప బంధువుకు నోటీసులు ఇచ్చారు. ఈ క్రమంలో రేపు ఉదయం 11 గంటలకు నెల్లూరు రూరల్ డీఎస్పీ కార్యాలయంలో కాకాణి హాజరుకావాల్సి ఉంది. అయితే పోలీసుల విచారణకు కాకాణి హాజరవుతారా లేదా అనే ఉత్కంఠ నెలకొంది.

## ఏపీ సర్కార్ కీలక ప్రకటన..

-మొదటిపేజీ తరువాయి

ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు.

**ఆ నివేదిక ఆధారంగా..**

ఏపీలో కరువు మండలాలుగా 51 మండలాలను ప్రకటించారు. 37 మండలాల్లో తీవ్రమైన కరువు ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. 14 మండలాల్లో కరువు ప్రభావం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రబీ సీజన్ 2024–25 కరువు మండలాలను వెల్లడిస్తూ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కరువు ప్రభావ కమిటీ నిశితంగా పరిశీలించింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను తాము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి, వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సిసోడియా ప్రకటించారు.

## సీఎం చంద్రబాబు మరో కీలక నిర్ణయం..

-మొదటిపేజీ తరువాయి

స్వయంగా కమిటీని ఎంపిక చేశారు. గత వైసీపీ ప్రభుత్వం గంగమ్మ టెంపుల్ కమిటీ పదవులనూ వివాదంలోకి నెట్టింది. దేవాలయం పవిత్రత, ప్రతిష్టత పెంచేలా కమిటీ ఉండాలని సీఎం చంద్రబాబు ఆలోచన చేశారు. దీనిలో భాగంగా స్వయంగా కమిటీని ఎంపిక చేశారు. ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ఉత్తర్వులు వెలువడనున్నాయి. కొత్త కమిటీలో పదిమంది సభ్యుల్లో సామాజిక సమతుల్యతకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యం ఇచ్చారు. సభ్యులుగా శారదమ్మ, నరేష్, సింధూ రాజకుమార్, మంజుల మణి, సంతోషమ్మ జయరామ నాయుడు, ఎస్ .మహేష్ ,ఎన్. వినాయకన్, వీణల శరవణన, వి ఏ.లక్ష్మి, జ్యోతిష్‌లను నియమించారు.

## చట్టబద్ధపాలన లేదు

-మొదటిపేజీ తరువాయి

ఖండిస్తున్నా. అధికారపార్టీ అన్యాయాలను ప్రశ్నించినందుకు.. వారి దాడులను వ్యతిరేకించినందుకు వైఎస్సార్‌సీపీకి చెందిన ఓ బీసీ కార్యకర్తను టీడీపీ నాయకులు పొట్టనపెట్టుకున్నారు. అధికార పార్టీ నేతల దారుణాలను అడ్డుకోవడంలో.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో వైఫల్యం కారణంగానే ఈ ఘటన జరిగింది. కురుబ లింగమయ్య కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. లింగమయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది” అని వైఎస్ జగన్ అన్నారు.

## కొడాలి నానికి తీవ్ర అస్వస్థత

**నాలుగు వాల్వుల్లో మూడు మూసుకుపోవడంతో క్లిష్టం**

**విజయవాడ :** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొడాలి నానిని అత్యవసరంగా ముంబైకి తరలించారు. హైదరాబాద్ నుంచి ఎయిర్ అంబులెన్స్ లో ఆయనను ముంబైలోని బ్రీచ్ క్యాండి ఆస్పత్రికి తరలించారు. కొడాలి నాని గుండెలో మూడు వాల్వ్‌లు మూసుకుపోవడంతో ఆయనకు అత్యవసరం చికిత్స చేయాల్సి ఉంది. ఆ మూడు వాల్వ్‌లకు స్టంట్స్ వేయాలా లేకపోతే బైపాస్ సర్జరీ చేయాలా అన్నది వైద్యులు నిర్ణయించనున్నారు. ముంబైలోని గుండె వైద్య నిపుణులు రమాకాంత్ పాండేతో కొడాలి నానికి ఆపరేషన్ చేయించాలని కుటుంబసభ్యులు నిర్ణయించారు. కొడాలి నాని వారం రోజుల కిందట గుండెల్లో మంటగా అనిపించడంతో ఆస్పత్రిలో చేరారు. అయితే ఆయన టీం మాత్రం కొడాలి నానికి గుండెపోటు రాలేదని కేవలం గ్యాస్ట్రిక్ సమస్య వల్లనే ఆస్పత్రిలో చేరారని.. టెస్టుల తర్వాత డిశ్చార్జ్ అవుతారని ప్రకటించారు. అయితే ఆయన డిశ్చార్జ్ కాలేదు. గుండెల్లో మూడు వాల్వ్ లు పూడుకుపోవడం తో ఏదో ఒకటి చేయాల్సిందేనని వైద్యులు చెప్పడంతో ఆపరేషన్ కు సిద్ధమయ్యారు. ఎంత ఖర్చు అయినా పర్వాలేదని ఆపరేషన్ సక్సెస్ కావడం ముఖ్యమని భావిస్తున్నారు. కొడాలి నాని వ్యక్తిగత ఆహారపు అలవాట్ల వల్ల.. ఆపరేషన్ కు ఆయన శరీరం సహకరించే స్థితికి ముందుగా తీసుకు రావాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన కొడాలి నానికి అనేక సమస్యలు ఉన్నట్లుగా పరీక్షల్లో తేలినట్లుగా చెబుతున్నారు. గుండెలో ఉండే 4 వాల్వ్ లలో 3 నాళాలు పూడుకుపోయాయి. అప్పుడే కిడ్నీ సమస్యలు కూడా బయట పడడం జరిగిందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. గుండెలో మూడు వాల్వ్‌లు పని చేయకపోవడం అత్యంత ప్రమాదకరం. అందుకే అత్యవసరంగా చికిత్స చేయాలని నిర్ణయించారు. కిడ్నీ సమస్యల కారణంగా ఆపరేషన్ క్లిష్టంగా మారినట్లుగా భావిస్తున్నారు. ముంబైలో మెరుగైన వైద్య సదుపాయాలతో పాటు.. నిపుణులైన వైద్యులు ఉంటారని.. గుండె ఆపరేషన్ ను కిడ్నీ సైతం తట్టుకునేలా చేసి.. సక్సెస్ చేస్తారని అంటున్నారు. ఈ క్రమంలో ఆయనకు ప్రత్యేక విమానంలో ముంబైకి తరలించాలని నిర్ణయించారు. ఆయనతో పాటు ఎనిమిది మంది కుటుంబసభ్యులు కూడా ముంబైకి వెళ్లారు. కొడాలి నాని వయసు 53 ఏళ్లు మాత్రమే. అయితే ఆయన వ్యక్తిగత ఆహారపు అలవాట్లు కారణంగా గుండెకు, కిడ్నికి సమస్యలు వచ్చినట్లుగా అనుమానిస్తున్నారు. మొదట్లో జూనియర్ ఎన్టీఆర్ కు సన్నిహితుడిగా ఉండేవారు. జూ.ఎన్టీఆర్ హీరో అయిన తర్వాత ఆయనతో ఒకటి రెండు సినిమాలు తీశారు. నందమూరి హరికృష్ణతో సన్నిహితంగా ఉండేవారు. ఎన్టీఆర్ సిఫారసుతోనే ఆయన గుడివాడ టీడీపీ టిక్కెట్ దక్కించుకున్నారు. అయితే తర్వాత టీడీపీ నుంచి బయటకు వచ్చి ఆయన చంద్రబాబును.. ఆయన కుటుంబాన్ని ఘోరంగా తిట్టడం ప్రారంభించారు. దాంతో ఆయన టీడీపీ క్యాడర్‌కు బద్ధశత్రువుగా మారారు

## అమరావతిలో చంద్రబాబు సొంత ఇల్లు

**9న శంకుస్థాపన**



**విజయవాడ :** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అమరావతిలో భూమి కొనుగోలు చేశారు. వెలగపూడికి సమీపంలో ఇ–6 రోడ్ లో ఐదు ఎకరాల భూమిని ఆయన కొంతకాలం క్రితం కొన్నారు. ఏప్రిల్ 9న అక్కడ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయబోతున్నారు. ఏప్రిల్ 15 తర్వాత అమరావతి పనుల నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆరేళ్లగా ఆగిపోయిన ఈ పనులకు ప్రధాని మోదీ మరోసారి శంకుస్థాపన చేయబోతున్నారు. దానికంటే ముందుగానే తన సొంత ఇంటి నిర్మాణానికి భూమి పూజ జరిపించాలని చంద్రబాబు భావిస్తున్నారు.రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి చంద్రబాబుపై విపక్షాలు ఎక్కుపెట్టిన ప్రధానమైన విమర్శ ఆయనకు అమరావతిలో సొంత ఇల్లు లేదని. ప్రస్తుతం ఆయన ఉంటున్న ఉండవల్లిలోని నివాసం పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్‌కు చెందినదని వారి ఆరోపణ. అదే సమయంలో వైసీపీ అధ్యక్షుడు తాడేపల్లిలో తన సొంత ఇల్లు నిర్మాణం చేశారు. 2019కి ముందే గృహప్రవేశ కార్యక్రమం కూడా పూర్తి చేశారు. అప్పట్లో వైసిపి ఇదే అంశాన్ని హైలైట్ చేస్తూ అమరావతిలో చంద్రబాబుకు సొంతిల్లు లేదనీ హైదరాబాదులోనే నివాసం ఉంటూ ఇక్కడ రాజకీయాలు నడిపిస్తున్నారంటూ చంద్రబాబును విమర్శించేవారు.2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక ప్రస్తుతం చంద్రబాబు నివాసం ఉంటున్న ఉండవల్లి ఇంటిని ముఖ్యమంత్రి నివాసంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా వెలగపూడి లోని సెక్రటేరియట్ వెనకాల ఐదు ఎకరాల 20 సెంట్ల భూమిని కొనుగోలు చేశారు. ఎమి కాలేజీకి దగ్గర్లో ఉన్న ఈ స్థలంలో చంద్రబాబు ఇంటికి సంబంధించిన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 9న భూమి పూజ చేయడానికి ముహూర్తం నిర్ణయించినట్టు తెలుస్తుంది. ఇప్పటికే ఇంజనీర్లు ఆ స్థలంలోని మట్టిని పరీక్ష చేశారు. అక్కడ ఇంటి నిర్మాణానికి అనువుగా ఉంటుందా లేదా అనే టెస్టులు కూడా పూర్తయ్యాయి.వెలగపూడి సచివాలయానికి, ఎమి కాలేజీకి, హైకోర్టు మధ్యలో ఉన్న ఈ స్థలం అమరావతి కోర్ క్యాపిటల్‌కి సెంటర్‌గా ఉండబోతుంది. దానితో ఈ ఏరియా రూపు రేఖలే మారిపోతాయని స్థానికులు అంటున్నారు. ఏకంగా ఏపీ ముఖ్యమంత్రి తన సొంత ఇంటి కోసం తమ స్థలాల మధ్యలోనే కొంత ఏరియాను కొనడం అక్కడ ఆయన నివాసం రావడం వల్ల రియల్ ఎస్టేట్‌పరంగా కూడా తమ భూములకు మంచి రెట్లు వస్తాయని స్థానిక గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

RNI No : APTEL/2020/15905
జాతీయ తెలుగు దినపత్రిక

# పూలతోట గ్రామంలో ఎస్సై అజయ్ కుమార్ పల్లెనిద్ర.

**పూలతోట గ్రామ దేవత పడమటమ్మ గుడిలో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమం...**

**పూలతోట పంచాయతి పరిధిలో గ్రామల ప్రజలకు పలు విషయాలపై అవగాహన కల్పించిన ఎస్సై...**

**పూలతోట పరిసర గ్రామాలు సుమారు 100 మంది వరకు హాజరు...**

**రాత్రి 12:30 వరకు ప్రతి వ్యక్తితో వాళ్ల చెప్పింది ఓపిగ్గా విని వాటికి సమాధానం ఇచ్చిన ఎస్సై అజయ్ కుమార్...**

**అనంతరం అక్కడే నిద్రించిన ఎస్సై అజయ్ కుమార్...**

స్వర్ణసాగరం న్యూస్, దొరవారిసత్రం, మార్చి 31...

ప్రభుత్వం ప్రజల వద్దకే పరిపాలన ప్రజల వద్దకే అధికారులు వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి వాటిని పరిష్కరించడానికి, గ్రామాలలో శాంతి భద్రతలను అదుపులో ఉంచడానికి ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ విధానంతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడానికి ప్రవేశపెట్టిన పోలీస్ శాఖ పల్లెనిద్ర కార్యక్రమం తిరుపతి ఎస్పి హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో నాయుడుపేట డిఎస్పి



చెంచుబాబుయాదవ్, నాయుడుపేటరూరల్ సిఐ సంగమేశ్వర రావు ఆద్వర్యంలో దొరవారిసత్రం సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ ఆదివారం పూల తోట గ్రామంలో సదరు గ్రామ దేవత పడమటమ్మ గుడిలో పూల తోట పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజలతో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ నేరాలపై గ్రామస్తులకు ఎస్ఐ అజయ్ కుమార్ పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో కచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నూతనంగా మోటర్ వాహన చట్టాలను కఠినం చేసిందని ఆయన ప్రజలకు సూచించారు. అనంతరం రాత్రి 12:30 వరకు ప్రజలతో మమేకమై వారితో ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అవలంబించారు. ప్రతి వ్యక్తితో క్షుణ్ణంగా ఓపిగ్గా వారు చెప్పింది విని అందుకు పరిష్కారం చూపుతూ ప్రతి ఒక్కరి సమస్య ప్రతి ఒక్కరు మాట్లాడేది విని సమాధానమిచ్చారు. అనంతరం ఎస్సై అక్కడే నిద్రించి ప్రజలకు పోలీసులు అన్ని విధాల అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.

## ఈదుల్ ఫితర్ నమాజ్ కి పెద్ద ఎత్తున పాల్గొన్న ముస్లీంలు



రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 30

పవిత్ర రంజాన్ ను ఆ అల్లాహ్ ఆరాధనకి అంకితము చేసిన ప్రతి ఫలంగా ముస్లీంలు జరుపుకునే పండుగ ఈదుల్ ఫితర్ నమాజ్ తిరుపతి జిల్లా కి ప్రామాణికంగా నిలిచే ముస్లిం ఈద్గా వద్ద పవిత్ర నమాజ్ ఆచరించుటకు ముస్లీంలు రేణిగుంట రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న పెద్ద మసీదు నుండి కలిసికట్టు గా ఆ అల్లాహ్ నామము అయిన అల్లాహుఅక్బర్ ఆలపిస్తూ బజార్ వీధి నుండి, బస్టాండ్ కూడలి, ఎన్టీఆర్ కూడలి, అంబేద్కర్ కూడలి మరియు రాజశేఖర్ రెడ్డి కూడలి దాటుకుంటూ ఈద్గా చేరి, నిశ్చయించిన సమయాన ఆ అల్లాహ్ సుబహానవతాల కి నమాజ్ ఆచరించారు. రేణిగుంట వంశీకులు టీడీపీ సీనియర్ నాయకులు జీ కే మునీర్ తన బంధు మిత్రులతో కలిసి నమాజ్ కి జమాత్ తో హాజరయ్యారు. హాఫీజ్ సాబ్ ఇస్లాం మత సూత్రాలు మరియు అమ్మా నాన్న ల విలువలను తెలిపి, ప్రతి ముస్లిం వాటిని ఆచరించాలని ఉపదేశించారు. పెద్ద మసీదు నిర్వాహకులు ఆశ్రఫ్ అలీ, ఖలీల్ మౌజన్, రేణిగుంట వాస్తవ్యులు మరియు పరిసర ప్రాంతాల నుందివిచ్చేసిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ



ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 31

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనలతో నెల రోజుల ఉపవాస దీక్షను ముగించుకుని నేడు అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవడం సంతోషకరమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు.సోమవారం కనిగిరి ఈద్ గా దగ్గర ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కనిగిరి సి ఐ ఖాజావలి రిటైర్డ్ ఏ యస్ ఐ చంద్ భాషా మస్తాన్ వలి రసూల్ ముస్లిం సోదరులు పట్టణ ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

## మన్నెం రూతుకి " సేవా రత్న "బిరుదుతో సత్కారం



వి.కోట స్వర్ణ సాగరం మార్చి 31:-

చిత్తూరు జిల్లా వీకోట మండలం సమాజం బాగుండాలి అందులో మనం ఉండాలి అని భావించి సమాజం మంచి మార్గం వైపు ఎప్పుడు పయనిస్తుందో దేశ ప్రగతి కూడా అభివృద్ధి చెందుతుందని తలచిన ఉత్తమ అధికారిణి, దేశం నాకేమిచ్చిందని కాకుండా దేశానికి నేనేమిచ్చానని ఆలోచించి దానిని ఆచరిస్తూ ఒక నిబద్ధత,క్రమశిక్షణ కలిగిన అధికారిణి మన్నెం రూతు.ఈమె తిరుపతి రూరల్ ఔషద నియంత్రణ అధికారిణి గా విధులు నిర్వహిస్తున్నారు. సమాజం ఆరోగ్యగావుంటే దేశం సస్యశ్యామలంగా ఉంటుందని నమ్మిన సిద్ధాంతాన్ని తూ చ తప్పకుండా పాటిస్తూ అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెస్తిస్తూ తన ఉద్యోగ బాధ్యతలో నిక్కచ్చిగా వ్యవయరిస్తున్న ఒక నిజాయతీ అధికారిణి మన్నెం రూతు.రాష్ట్రంలో కర్నూలు, చిత్తూరు, గూడూరు,తిరుపతి ఇలా ఏ ప్రాంతంలో పనిచేసినా తన ఉద్యోగ బాధ్యతల విష యంలో ఎంతటి వారినైనా ఎదురించి నిజాయతీగా తన పని తాను చేస్తూ అందరిచేత శహబాస్ అనిపించుకున్న నిక్కచ్చైన అధికారిణి మన్నెం రూతు.తన ఉత్తమ సేవలను కొనియా డు తూ శ్రీ కళాభారతి ఫౌండేషన్ ఈ విశ్వావసు సంవత్సర సందర్భంగా ఉత్తమ అధికారిణిగా గుర్తించి ఆమెను " సేవా రత్న " బిరుదుతో ఘనంగా సత్కరించారు.ఆంధ్రప్రదేశ్ తెలుగు రచనల సంఘం అధ్యక్షుడు పసపల హరికృష్ణ రెడ్డి.శ్రీ కళాభారతి ఫౌ ండేషన్ అధ్యక్షుడు డాక్టర్.వి.రఘుపతి. డాక్టర్.శాంత కుమారి.డాక్టర్.కొఠారి.వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ పగడాల అకాలమరణం క్రిస్టియన్స్ కి తీరని లోటు



దైవజనులు స్టీఫెన్

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 31

డాక్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణం క్రిస్టియన్స్ కి తీరని లోటని కనిగిరి దహించు అగ్ని జ్వాలా మినిస్ట్రీస్ పాస్టర్ స్టీఫెన్ అన్నారు. అనంతరం వారి కుటుంబనికి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల అత్యాకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షవిధించాలని ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం వారు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రంజాన్ వేడుకలు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 31

మండలంలో ముస్లిం సోదరులు సోమవారం రంజాన్ పండుగను వైభవంగా జరుపుకున్నారు.వారి వారి మసీదులలోముస్లిం పెద్దలు రంజాన్ ప్రాధాన్యతను వివరించారు. కోడూరు వెంకన్నపాలెం వరిగొండ సౌత్ ఆములూరు తదితర గ్రామాలలో రంజాన్ పండుగను సంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు

# భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ పండుగ

**కే ఎస్ ఎం ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఉచిత మంచినీటి సరఫరా**

**కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 31

సర్వ మానవ సమానత్వానికి కరుణకు ప్రతీగా రంజాన్ పండుగని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.రంజాన్ పర్వదిన సందర్భంగా సోమవారం ఈద్ గా దగ్గర ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కే ఎస్ ఎం ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కే ఎస్ ఎం సొసైటీ చైర్మన్ మరియు మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ముస్లిం సోదరులకు ఉచిత మంచినీటి సరఫరా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకొని ప్రేమ శాంతికి ప్రతిగా రంజాన్ పండుగ జరుపుకోవడం ఆనందదాయకమని అల్లా చూపిన మార్గంలో నడవాలని అల్లా చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్సై చాంద్ బాషా రిటైర్డ్ ఏఎస్ఐ గౌస్ బాషా మస్తాన్ వలి రెహమాన్ న్యాయవాది సుమైర్ మరియు సుహేల్ జలీల్ ఖాన్ రసూల్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## సత్యసాయి మంచినీటి పథకం కార్మికులకు జీతాలు ఏంటనే విడుదల చేయాలి.. మేఘాలదేవి



కొయ్యలగూడెం స్వర్ణ సాగరం

శ్రీ సత్య సాయి మంచినీటి పథక కార్మికులకు 7 నెలల నుండి జీతాలు రావడంలేదని జీతాలు ఇప్పించాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘాలదేవిని ఆమె నివాసం లొ శ్రీ సత్య సాయి మంచినీటి పథక కార్మికులు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆమెకు వినతి పత్రాన్ని అందజేశారు. వారి యొక్క సమస్యలు విన్న ఆమె వెంటనే సంబంధిత జిల్లా నీటిపారుదల శాఖ ఎస్. ఈ. తొ చరవాణి ద్వారా కార్మికుల సమస్యను తెలియజేసి, జీతాలు వెంటనే ఇవ్వాలని తెలిపారు. ఆమెతో ఆయన మాట్లాడుతూ గ్రాండ్ రాగానే జీతాలు ఇవ్వడం జరుగుతుందని, గత ఐదు సంవత్సరాల నుండి సత్యసాయి మంచినీటి పథక కార్మికులకు సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నామని ఆయన తెలిపారు. మేఘల దేవి మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కు , పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాల రాజుకు తమ సమస్యను తెలియజేసి , పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పిల్లి నాగ వీరబాబు, ఎం రామకృష్ణ, ఎస్ రమేష్, శ్రీనివాస్, ఏ కృష్ణ పాల్గొన్నారు.

## ఉగాది పర్వదినం సందర్భంగా గ్రామ దేవత పుట్టాలమ్మకు గ్రామ పొంగళ్ళు



వాకాడు:(స్వర్ణ సాగరం)

మండలంలోని రావిగుంటపాలెం పంచాయతీ పరిధిలోగల తీపలపూడి గ్రామంలో వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీ శ్రీ పుట్టాలమ్మ పరమేశ్వరి అమ్మవారికి విశ్వనామ తెలుగు సంవత్సరాది సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు గ్రామ పొంగళ్ళు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరు నూతన తెలుగు సంవత్సర విశ్వనామ సంవత్సర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో విద్యుత్ అలంకరణ చేసి గ్రామంలోని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో,పాడి పంటలు పుష్కలంగా పండాలని గ్రామం అభివృద్ధి చెందాలని అమ్మవారిని మొక్కుకొని పూజలు నిర్వహించి గ్రామ పొంగళ్లతో మహిళలు అమ్మవారికి చీర,సారే పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు మాతృభూమి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.గ్రామంలోని యువకులు ఉత్సాహంగా పాల్గొని పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ యువకులు భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సౌకర్యాలు ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.అనంతరం గ్రామోత్సవంలో భాగంగా గ్రామాలలోని పురవీధులలో అమ్మవారికి తప్పెట్లు,తాళాలు,బాణసంచా నడుమ అమ్మవారికి గ్రామంలోని మహిళలు హారతులు పడుతూ తమ కోరికలను కోరుకున్నారు.

## తోటపల్లి గూడూరులో ఘనంగా ఉగాది వేడుకలు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 31

మండలంలో 22 గ్రామపంచాయతీలలో మజర గ్రామాలలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారుప్రధాన ఆలయాలలో మహిళలు అర్చన చేశారు. తీర ప్రాంత గ్రామాలలో భజనల సందడి కనిపించిందికోడూరు శక్తి మాతశ్రీముక్కంట మ్మ ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారుగ్రామ ఊరేగింపు ఆకర్షణగా నిలిచింది

మెజీషియన్ మహమ్మద్ ద్వారా ఇంద్రజాల ప్రదర్శన అలరించింది

## డీలర్ దేవరాజు మృతదేహానికి నివాళి అర్పించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త యస్ యల్ ఈరలక్కప్ప



గుడిబండ స్వర్ణ సాగరం మార్చి 31

మండలం కేంద్రం మోపురుగుండు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డీలర్ దేవరాజు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజున తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గ ఇన్చార్జి యస్ యల్ ఈరలక్కప్ప మరియు స్థానిక సర్పంచ్ జి బి కరుణాకర్ గౌడ్, గుడిబండ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ డి ఎల్ యంజరే గౌడ్ ఈ రోజు మృతిని స్వగ్రామం అయిన మోపురుగుండు గ్రామానికి చేరుకుని దేవరాజు మృతదేహానికి పూలమలతో నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిబండ తిప్పేస్వామి , లింగరాజు, విశ్వనాథ , శ్రీరామప్ప, యం లింగన్న,మంజునాథ్, బంగారులింగప్ప, మాలింగప్ప మోపురుగుండు గ్రామస్థులు దేవరాజు మృతదేహానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## తెలుగు భారతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



ఆత్మకూరు స్వర్ణసాగరం మార్చి 31

ఆత్మకూరు పట్టణంలో ఉగాది పర్వదినం పురస్కరించుకొనితెలుగు భారతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయా దేవతల వేషధారణలతో బాలికలు కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు ఉగాది ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు విద్యార్థులు అభిమానులు పాల్గొన్నారు

## గాంధీజీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మార్చి 31

మండలంలోని పల్లిపాడు పినాకిని గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు కందికట్ట రాజేశ్వరి మరియు బిజెపి ఇందుకూరుపేట మండలం నాయకుడు కైలాసం శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధనలు మరియు ప్రధానమంత్రి మంకీ బాత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట బిజెపి అధ్యక్షులు, దువ్వూరు రామ్మోహన్ రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు అనంతరం కందికట్టు రాజేశ్వరి పొనక. కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రం నూలుమాల సమర్పించు. అనంతరం మంకీ బాత్ ప్రోగ్రాం ద్వారా ప్రధానమంత్రి సందేశాన్ని వీక్షించి తాము కూడా ఆశ్రమం అభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేశారు.

## ముస్లిం ఐక్యవేదిక మడకశిర పట్టణ అధ్యక్షుడు గా షైక్ జబి ఉల్లా

మడకశిర స్వర్ణ సాగరం మార్చి 31



ముస్లిం ఐక్యవేధిక మడకశిర పట్టణ అధ్యక్షుడు గా షైక్ జబీ ఉల్లా ను నియమించినట్లు ముస్లిం ఐక్యవేధిక రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్ రాష్ట్ర అధ్యక్షుడు జాఫర్ అలీ మరియు జిల్లా అధ్యక్షుడు గోస్ ఖాన్ మడకశిర నియోజకవర్గ అధ్యక్షుడు వసీమ్ బేగ్ తెలిపారు. ఈ సందర్భంగా జబీ ఉల్లా మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల యొక్క హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ వారి సమస్యలపై పోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నాను అని తెలిపారు. నన్ను పట్టణ అధ్యక్షుడుగా నియమించిన రాష్ట్ర జిల్లా కార్యవర్గాన్ని మరియు నియోజకవర్గ కార్యవర్గాన్ని ధన్యవాదాలు తెలిపారు.

## వై వి సుబ్బారెడ్డిని పరామర్శించిన కామిరెడ్డి

పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చి 31.



తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పరామర్శించారు. సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన ఉత్తర క్రియల్లో వై.యస్సార్. సి. పి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పాల్గొని పిచ్చమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ తో పాటు నమోదుచేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

### నరసింహామూర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు

మడకశిర స్వర్ణ సాగరం మార్చి 31



మొన్న జరిగినటువంటి స్థానిక ఉప ఎన్నికలలో రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక భాగంగా వైయస్సార్ పార్టీ గుర్తుపై గెలిచినటువంటి ఎంపీటీసీలను కూటమి ప్రభుత్వం వారు పోలీసుల సమక్షంలోనే మా వైయస్సార్ పార్టీ ఎంపీటీసీలను అదుపులో ఉంచుకొని ఎలక్షన్ జరగనీయకుండా అడ్డంకులు సృష్టిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న సందర్భంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలుగా ఉషాశ్రీ చరణ్ అక్కడికి వెళ్లి మా ఎంపీటీసీ లను ఎందుకు మీరు అదుపులో ఉంచుకున్నారు అక్కడ ఎంపీపీ ఎలక్షన్ జరగాలి అని ప్రశ్నించిన ందుకు వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ మరియు ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మరియు రాప్తాడు నియోజకవర్గం స్థానిక నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం చూస్తే విడ్డూరంగా ఉన్నది అక్కడ పోలీసులు ప్రవర్తించిన తీరు చూస్తే ఇరు పార్టీల వారికి రక్షణ కల్పించాల్సింది పోయి ఒకే పార్టీకి కొమ్ముకాస్తూ మా నాయకుల పైన అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సభావంని ఈ కూటమి ప్రభుత్వ పెద్దలను ప్రశ్నిస్తు రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక సజావుగా జరిగేందుకు ఎలక్షన్ కమిషన్ మరియు పోలీస్ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని మా నాయకులపై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని సత్య సాయి జిల్లా వైయస్సార్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు తరపున డిమాండ్ చేస్తున్నామని నరసింహామూర్తి తెలియజేసారు.

## స్వామివారి పవళించు సేవకు వినియోగించే వెండి ఉయ్యాల విరాళం

### 7.5 కిలోలు సుమారు విలువ 8 లక్షలు

కాణిపాకం, మార్చ్ 31 స్వర్ణ సాగరం

వెండి ఉయ్యాల వీరాళం. కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి పవళింపు సేవకు వినియోగించే వెండి ఉయ్యాల విరాళం సుమారు 7.5 కిలోలు, సుమారు వాటి విలువ 8,00,000 రూపాయలు, దాత రాధిక హరికృష్ణ , హైదరాబాద్ వాస్తవ్యులు, వీరు శనివారం రాత్రి పవళింపు సేవ ప్రత్యేక పూజ నిర్వహించుకున్నారు, వెండి ఉయ్యాలను దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ కి అందజేశారు, ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకట నారాయణ, ఆలయ ఏఈవో రవీంద్రబాబు, మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, సూపర్డెంట్లు తదితరులు పాల్గొన్నారు.






## ఉప విద్యాధికారి చంద్రశేఖర్ కు ఘన నివాళి



పూతలపట్టు స్వర్ణసాగరం మార్చి 31

పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు చిత్తూరు ఉప విద్యాశాఖ అధికారి శ్రీ చంద్రశేఖర్ గారు ఈరోజు ఉదయం హైదరాబాదులోని ఇమేజ్ హాస్పిటల్ యందు చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 6 గంటల 30 నిమిషాలకు స్వర్గస్తులైనారు అనే వార్త విద్యా శాఖకు దిగ్భ్రాంతిక లిగించింది ఆయన ఆత్మ శాంతించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూతలపట్టు నందు పాఠశాల సిబ్బంది ,మండల ఉపాధ్యాయులు మరియు పాఠశాల కమిటీ చైర్మన్ నేతాజీ గారు పాల్గొని ఆయన సేవలను కొనియాడిరి స్నేహశీలి ,మృదు శుభావి , వృత్తి పట్ల అంకితభావం కలిగిన మంచి మనిషి ఆకస్మిక మరణం విద్యాశాఖకు తీరని లోటు అని కొన్నియాడిరి ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది లోకనాథ్ రెడ్డి ,సురేందర్ రెడ్డి, నాదముని,మోహన్ రెడ్డి, రామిరెడ్డి , మోహన్, సుబ్రహ్మణ్యం మండల ఉపాధ్యాయులు రెడ్డప్ప నాయుడు, గణేష్ సుబ్రహ్మణ్యం మొదలగువారు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

## వాహనదారులకు పలు సలహాలు తెలియజేస్తున్న కాణిపాకం ఎస్ఐ ధరణి ధర్



కాణిపాకం ,మార్చి 31 స్వర్ణ సాగరం

వాహనదారులకు పలు సూచనలు తెలియజేస్తున్న కాణిపాకం ఎస్సై ధరణిధర్. ఆదివారం కానిపాకం అగరంపల్లి మూడు రోడ్డుల కూడలి వద్ద వాహనదారులకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని త్రిబుల్ రైడింగ్ చేయరాదని, 108 వాహనానికి దారి ఇచ్చి ప్రాణాలు కాపాడాలని, మనము నమ్ముకుని ఇంటివద్ద తల్లిదండ్రులు భార్యాబిడ్డలు అన్నదమ్ములు ఉన్నారని గుర్తుపెట్టుకుని వాహనాలు నడపాలని తెలియజేశారు, ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పిస్తున్నామని కాణిపాకం ఎస్సై ధర్మేధర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో కాణిపాకం పోలీస్ స్టేషన్ సిబ్బంది వాహనదారులు ఆటో డ్రైవర్లు తదితరులు ఉన్నారు.

## ఐరాలలో అండర్ 18 క్రికెట్ టోర్నమెంట్ మైలారి. ప్రసాద్

### విజేతలకు 3000 ప్రైజ్ మణి

ఐరాల ,మార్చ్ 30 స్వర్ణ సాగరం



ఇంటర్ పరీక్షలు అయిన సందర్భంగా అండర్ 18 క్రికెట్ టోర్నమెంట్. ఐరాల మండలం కాలవ గడ్డ మైరాల ప్రసాద్ మైరాల మధుబాబు, ఆధ్వర్యంలో ఇంటర్ పరీక్షలు అయిన సందర్భంగా అండర్ 18 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు విజేతలకు 3000 రూపాయలు బహుమతులు విజేతలకు అందజేశారు . ఈ టోర్నమెంట్ నందు విజేతలు వి. ఎస్. అగ్రహారం వారికి ప్రైజ్ మనీ 3000 ఇవ్వడం జరిగింది. ఈ టీం కి కెప్టెన్ శశి, కెప్టెన్ గగన్, ఈ టోర్నమెంట్ నందు విన్నర్స్ వి ఎస్ అగ్రహారం నిలవగా, రన్నర్స్ 35 ఎల్లంపల్లి నిలిచింది, మైలారి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విధిగా ఆటలు పోటీలు పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు.ఈ టోర్నమెంట్ నందు మండలంలోని యువత పాల్గొని కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## పార్టీలకతీతంగా మీడియా వారు పనిచేయండి మురళి

పూతలపట్టు స్వర్ణ సాగరం మార్చ్ 31



పార్టీలకతీతంగా మీడియా వారు పనిచేయాలని పూతలపట్టు మండల తెలుగుదేశం సీనియర్ నాయకులు మురళి అన్నారు పూతలపట్టు మండల కేంద్రంలో ఆదివారం ఉగాది విశ్వా వసు నామ సంవత్సరం రోజున నూత న ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు పార్టీలకు అతీతంగా పనిచేసి ప్రజల వద్ద మన్ననలు పొందాలని మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఉగాది శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా నాయకులు మండల మాజీ కరింనగర్ చంద్రమౌళి మండల బిజెపి కన్వీనర్ ప్రసాద్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేఎం అశోక్ కుమార్ పూతలపట్టు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి మని వైస్ ప్రెసిడెంట్ హేమ్ కుమార్ కార్యదర్శి రమణ కోశాధికారి శేఖర్ కమిటీ సభ్యులు వాసుదేవా చారి గురునాథ్ రవీంద్రనాథ్ ఎంఎస్ మనీ తదితరులు పాల్గొన్నారు

## ఈద్గాహ్ వద్ద మజ్జిగ పంపిణీ శిబిరాన్ని ఏర్పాటు చేసిన టీడీపీ నాయకులు



రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 30

ఈదుల్ ఫితర్ నమాజ్ కి ఈద్గాహ్ విచ్చేసిన రేణిగుంట మరియు పరిసర ప్రాంతాల ముస్లిం సోదరులకు ఎండ వేడి నుండి ఉపశమనానికి టీడీపీ తమ్ముళ్లు ఈద్గాహ్ వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ శిబిరాన్ని ఏర్పాటు చేసి, ఈద్ నమాజ్ కి విచ్చేసిన ప్రతి నమాజీకు మజ్జిగ మరియు స్వీట్ల ను అందించి దైవారాధనలో భాగం అయిన మానవ సేవే మాధవ సేవ అనే సూక్తి ని అనుసరించి ముస్లిమ్ ల మనస్సులో సుస్థిర స్థానాన్ని ముద్రించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముని చంద్రారెడ్డి, భాస్కర్ యాదవ్, చిన్నా రెడ్డి, మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, తో ముస్లిం సోదరులు కలిసి పాల్గొన్నారు.

# ఏప్రిల్ ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా పకడ్బందీగా జరగాలి :జిల్లా కలెక్టర్

చిత్తూరు,స్వర్ణ సాగరం,మార్చి 31



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఏప్రిల్ ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే ఉ. 6 గంటల నుంచి పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఏప్రిల్ 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కి సంబంధించి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ లో భాగంగా ఏప్రిల్ ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ మొత్తాన్ని ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా లో 2,65,067 మంది ఫించన్ దారులకు రూ. 112.79 కోట్లు ఏప్రిల్ మాసంలో ఫించన్లు పంపిణీ చేయాలని ఒకటో తారీకు ని 100% పంపిణీ చేసేలా అందుకు అనుగుణంగా అధికారులు అందరూ చర్యలుతీసుకోవాలన్నారు.అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది తప్పకుండా మంగళవారం ఉ.7 గంటలకు పెన్షన్ల పంపిప్రారంభించాలన్నారు. ఫించన్ పంపిణీ దారులకు మొదటి 4 గంటలలోపు పంపిణీ పూర్తిచేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్కడా ఏ ఒక్కపొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ పారదర్శకంగా పకడ్బందీగా జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.గత నెలలలో వివిధ కారణాలతో ఫించన్ తీసుకొని వారికి ఈ నెలలో మొత్తం ఫించన్ పంపిణీ చేయబడునన్నారు. పింఛన్ పంపిణీ సమయం లో ముందు గా పెన్షన్ లబ్ది దారునికి నమస్కారం చేసి గౌరవంగా పింఛన్ పంపిణీ చేయాలనన్నారు. పెన్షన్ పంపిణీకి కేటాయించిన సిబ్బంది నిర్ణీత సమయానికి ముందు గానే పెన్షన్ పంపిణీ ప్రదేశానికి చేరుకొని నిర్దేశించిన సమయానికల్లా పెన్షన్ పంపిణీని ప్రారంభించాలన్నారు .ఎం పి డి ఓ లు, మునిసిపల్ కమిషనర్ లు పగడ్బందీ గా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

# బిజెపి పార్టీ కమిటీ నియామకం నాయకుల సమావేశం

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మార్చి 31



వరదయ్యపాలెంలో సోమవారం బిజెపి పార్టీ మండల కమిటీ నియామక సమావేశం మండల అధ్యక్షులు (కే ఢిల్లీ ప్రకాష్) దిలీప్ రాయల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ఆర్వో, భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి సిద్దలయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దిలీప్ రాయల్, భాస్కర్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆదేశాలతో అసెంబ్లీ కన్వీనర్ ముని సుబ్రమణ్యం సూచనల మేరకు నూతన కమిటీ సభ్యులను మండల ఉపాధ్యక్షులుగా బి జయశంకర్, బిగువ నాగేశ్వరరావు, కే నందిని, గుత్తి భాగ్యలక్ష్మి, ఏ సుబ్రహ్మణ్యం, దారా రవీంద్ర, ప్రధాన కార్యదర్శి, వేలూరు సూర్యనారాయణ, కార్యదర్శులు, మోహన్ శెట్టి, వి ఇళయరాజా, ఏ హరిబాబు, తుపాకుల ఎల్లయ్య, యువ మోర్చా , మండల అధ్యక్షులు, పోలూరు భాస్కర్,ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హోం శాఖ మంత్రి అమిత్ షా సారధ్యంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందన్నారు. ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ లో బిజెపి పుంజుకుంటుందన్నారు. ఏపీకి కేంద్రం అన్నివిధాలా సాయం అందిస్తోందని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కేపీ గురుదేవ్, బాబు రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా, నెంబర్, వాసు రెడ్డి నాయకులు ఆర్ మురళి, సల్ల రవి బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సై మల్లికార్జున దాతృత్వం



వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మార్చి 31

మత సామరస్యానికి ప్రతీకగా ఎస్సై మల్లికార్జున సేవా దృకృథం.ఉగాది పండుగ రోజున .రంజాన్ పండుగ ను ముస్లిం నిరుపేద కుటుంబాలకు వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున నిత్యావసర సరుకులు పంపిణీ పంపిణీ చేశారు.ఆయన దాతృత్వ గుణానికి నిరుపేద కుటుంబాల ముస్లిం మహిళలు సలాం చేసిన వైనం.వృత్తిలో ఈ యువ ఎస్సై ఎంత కఠినంగా ఉంటాడో . పేద ప్రజల పట్ల అంత సునీత మనస్ఫత్త్వం ఉండడం గమనార్ధం.రంజాన్ మాసం ప్రారంభమైనప్పుడు ఆయన దృష్టికి వరదయ్యపాలెం మండలంలో దారిద్ర రేఖకు దిగువ నున్న కుటుంబాలు ఉండడం గమనించి.వారు కూడా వారి పండుగను సంతోషంగా జరుపుకోవాలనే దాతృత్వ హృదయంతో ఉగాది పండుగ రోజు ముస్లింలు కూడా రేపు రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని వారికి పండగ భారం కాకూడదని తన వంతు తాన సహకారం అందించడం సాయం చేయడం.ప్రచారాన్ని కూడా సున్నితంగా తిరస్కరిస్తున్నాడంటే ఈ యువ అధికారి. సేవాభావానికి సలాం.

ఈయన గతంలో పనిచేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని బి .కొత్తకోట ఇతర ప్రాంతాలలో కూడా రంజాన్ పండుగకి సంక్రాంతి, ఉగాది పండుగల సందర్భముగా ఆయన చేసిన సేవా కార్యక్రమాలు అక్కడి స్థానికులు ఇప్పటికీ ఆయనను గుర్తు పెట్టుకోవడం కోసమెరుపు...

# పాల ట్యాంకర్ లారీ డికొని మహిళమృతి



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 31

బంగారుపాళ్యం మండల పరిధిలోని చెన్నై బెంగళూరు జాతీయ రహదారి మొగిలి వద్ద పాల ట్యాంకర్ ద్విచక్ర వాహనాన్ని డికొన్న ప్రమాదం లో ఓ మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది వివరాలు ఇలావుంది తవణంపల్లి మండలం అరగొండ గ్రామానికి చెందిన చంద్రశేఖర్, రాజేశ్వరి 45 సంవత్సరాలు వీరు మొగిలి గ్రామంలో గల మొగిలీశ్వర స్వామి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం లో పలమనేరు వైపునుండి వస్తున్న పాల ట్యాంకర్ వీరి ద్విచక్ర వాహనాన్ని డీ కొనడం తో రాజేశ్వరి అక్కడికక్కడే మృతి చెందాగా చంద్రశేఖర్ కు స్వల్ప గాయాలు కాగా బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ కత్తి శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# గౌసియా ఆశ్రమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు రంజాన్ తొఫా

## దాన గుణాన్ని పెంపొందించే ఈదుల్ ఫితర్ కి నూతన వస్త్ర వితరణ చేసిన ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ

రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 31



మిరియాల బాబా గౌసియా ఆశ్రమంలో గౌసియా ఆశ్రమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగ ను పురస్కరించుకొని పేదలకు రంజాన్ తోఫా నూతన వస్త్రాలను అందించారు. మిరియాల బాబా గౌసియా ఆశ్రమం పీఠాధిపతి, గౌసియా ఆశ్రమ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి అయిన ఖ్వాజా జుబేర్ హయాత్ అలీ షా ఖదరీ మాట్లాడుతూ ఈదుల్ ఫితర్ అనగా ముస్లిం మతాన్ని అనుసరించే అందరూ దాన ధర్మాల గుణాన్ని అవలంబించే సూక్తిని పాటించవలసినదిగా తెలియజేసే పండగ అని తెలిపారు, ఈ కార్యక్రమాన్ని గత 21 సంవత్సరాలనుండి కొనసాగిస్తున్నట్టు తెలిపారు, ఇదే ఆనవాయితీ కొనసాగిస్తూ ఈ సంవత్సరాన సుమారు 125 మంది స్త్రీ పురుషులకు నూతన చీరలు, పంచే మరియు పై పంచే ను వితరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గౌసియా ఆశ్రమా చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీలు మునీర్ హయాత్ ఖాదరీ, బషీర్ హయాత్ ఖాదరీ, మహబూబ్ బాషా హయాత్ ఖాదరీ, ముజాహిద్ హయాత్ ఖాదరీ, జావిద్ హయాత్ ఖాదరీ, ఎస్కె షా హయాత్ ఖాదరీ, ఆంధ్రప్రదేశ్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎస్ మస్తాన్ ఏ వన్ క్యాటరింగ్, ఆంధ్ర ప్రదేశ్ మషాయక్ అసోసియేషన్ రేణిగుంట మండలం అధ్యక్షులు ఎస్ మహబూబ్ బాషా, సత్తార్ ఖాదరీ, బాలాజీ, ఝుండా బాబు మరియు వస్త్ర గ్రహీతలు.

# రంజాన్ నాడు 150 మందికి పైగా అన్నదానం చేసిన ఇంతియాజ్ బాబు



గుడిపాల స్వర్ణసాగరం మార్చి 31

సంవత్సరం వస్తున్న రంజాన్ పండగకు ఇంతియాజ్ బాబు వాళ్ళ కుటుంబ సభ్యులు పేదలకు అన్నదానం చేయడం ఎప్పుడు నుంచి కొనసాగుతున్నాయి. కానీ ఈ సంవత్సరం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తండ్రి చెన్నకేశవులు మాజీ ఎంపీపీ దీప శ్రీలు కలుసుకోవడం రంజాన్ పండుగకి కల కట్టినట్టుగా ఉందని బాబు ఇంతియాజ్ తెలిపారు అదేవిధంగా పేదలు అన్నదానాన్ని స్వీకరించారు అదేవిధంగా గ్రామస్తులు కూడా రంజాన్ పండుగ నాడు బాబు ఇంతియాజ్ గుర్రాల మిట్ట తమ స్వగృహంలో గ్రామస్తులు కూడా భోజనాన్ని స్వీకరించినట్టు తెలిపారు. పండగ సంతోషకరంగా ముగిసిందని బాబు ఇంతియాజ్ తెలిపారు.,. రంజాన్ పండుగలో టిడిపి మాజీ ఎంపీపీ బాలాజీ నాయుడు, సర్పంచ్ ఉదయ మధు లు కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు

# కాణిపాక స్వామి ని దర్శించుకున్న మోతుకూరి సోమశేఖర్ నాయుడు



కాణిపాకం, మార్చ్ 31 స్వర్ణ సాగరం

స్వామివారిని దర్శించుకున్న మోతుకూరి సోమశేఖర్ నాయుడు. కాణిపాకం శ్రీ వర సిద్ధి వినాయక స్వామివారిని ఉగాది పర్వదినాన దర్శించుకున్న ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాద ముందుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందాలని రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వినాయక స్వామి వారిని మనసారా కోరుకున్నానని తెలియజేశారు. ఆ వినాయక స్వామి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులుకి ఆరోగ్యం ప్రసాదించాలని, మరింత శక్తి సామర్థ్యాలు కలగజేయాలని స్వామివారిని కోరుకున్నాన ని తెలియజేశారు.

# అంబరాన్నింటిన ధర్మకర్త మల్లికార్జున రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 31

రేణిగుంట గంగమ్మ గుడి వంశపారంపర్య ధర్మకర్త మల్లికార్జున రెడ్డి పుట్టిన రోజు వేడుకలు గంగమ్మ గుడి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ మరియు పట్టణ ప్రముఖులు మల్లికార్జునరెడ్డి అనుచరులతో కలిసి గంగమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ ఆశీర్వాదము తీసుకొని గుడి ఆవరణలో కేక్ కట్ చేసి విచ్చేసిన తన అభిమానులు మరియు శ్రేయోభిలాషులకు పంచిపెట్టారు. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపటానికి విచ్చేసిన అందరూ దుశ్శాలువా మరియు పూల మాలలతో అలంకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మండలంలో గంగమ్మ గుడి జాతర నిర్వహణలో జిల్లా కి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన మల్లికార్జున రెడ్డి పేరు కి అభిమానులు రోజు రోజు కీ పెరుగుతుండటంతో, సుదూర ప్రాంతాల నుండి తమ అభిమాన వ్యక్తి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపటకు విచ్చేసిన అభిమానులకు మరియు పట్టణ వాసులకు ప్రత్యేక భోజన సదుపాయం కలిగించి తన అభిమానుల పట్ల ప్రేమ ను చాటారు. .

# వర్ఫ్ బోర్డ్ బిల్లు కు వ్యతిరేకంగా శాంతియుత నిరసన



స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 31

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలో వర్ఫ్ బోర్డ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుత నిరసన తెలుపుతూ నల్ల బ్యాడ్జిలతో ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. అనంతరం ఖబరస్తాన్ లో పూర్వీకుల సమాధుల వద్ద పూలు చల్లి ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ మైనార్టీల హక్కులను ముప్పుగా భావించే వర్ఫ్ బోర్డ్ బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు..వెంటనే బిజేపి కేంద్ర ప్రభుత్వం వక్స్ బోర్డు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు..అలాగే గెజిట్ ప్రకారం వర్ఫ్ బోర్డ్ కు సంబంధించిన గొల్లచర్ల కబరస్థానికి భూమి ని వెంటనే తాసిల్దార్ బోర్డర్ ఫిక్స్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ముఫ్తీ ఆదమ్, జానీ మియా,ముక్తార్,గఫుర్, ముస్లిం సోదరులు ఉన్నారు

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



## ఏప్రిల్ 2న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ కు శంకుస్థాపనకు పాల్గొననున్న నారా లోకేష్, అనంత్ అంబానీ



### రాష్ట్రవ్యాప్తంగా 500 ప్లాంట్ల నిర్మాణానికి ప్రణాళిక వేలాది మందికి ఉపాధి

### – ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 31

రిలయన్స్ ఆధ్వర్యంలో కనిగిరి ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే మొదటి కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్ కు సంబంధించి ఏప్రిల్ 2వ తేదీ జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రిలయన్స్ అనంత్ అంబానీలు సంయుక్తంగా పాల్గొంటారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సీబీజీ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను సోమవారం ప్రత్యేకంగా పర్యవేక్షించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనతో పాటు రైతుల ఆర్థిక స్థితి మెరుగు పరచడానికి అనేక చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగానే నిరుపయోగంగా ఉన్న భూములను సీబీజీ ప్లాంట్ల నిర్మాణంలో భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు.అదే విధంగా ప్లాంట్ చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలకు ఉపాధి కలుగుతుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపయోగమైన భూముల్లో సుమారు 500 సీబీజీ ప్లాంట్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ప్రస్తుతం కనిగిరి ప్రాంతంలో 100 టన్నుల కెపాసిటీతో ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ప్లాంట్ల నిర్మాణానికి సుమారు 5,000 ఎకరాలను కేటాయించామన్నారు. కనిగిరితో పాటు గిద్దలూరు, మార్కాపురం, దర్శితో పాటు కొండెపిలోనూ ప్లాంట్ల నిర్మాణాలను చేపడతామన్నారు. 20 టన్నుల కెపాసిటీ కలిగిన ఒక్కో సాధారణ ప్లాంట్ నిర్మాణంతో సుమారు 250 నుంచి 500 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు.ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో సీబీజీ ప్లాంట్ల నిర్మాణాలను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఏప్రిల్ 2న జరగబోయే ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటితో పాటు ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, పలువురు అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

స్వర్ణసాగరం, సూళ్లూరుపేట మార్చి 31 :

రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రంగా భావిస్తారు. రంజాన్ ఉపవాస దీక్షలు ముగించి'ఈద్ ఉల్ ఫితర్'వేడుకలను జరుపుకొన్నారు.భారతదేశంలో ముస్లింల పవిత్ర పండుగ ఈద్ ఉల్ పితర్.ఈ పండుగ ముందు రోజున నెలవంక దర్శనం అనంతరం జరుపుకుంటారు.

నెలవంక కనిపించే వేళ...ఇస్లాం క్యాలెండర్ ప్రకారం,షవ్వాల్ నెలలో తొలి రోజు అంటే ఈద్ ఉల్ ఫితర్ రోజున ముస్లింలు ఉపవాసం ఉండకూడదు.నెలవంక కనిపించే సమయాన్ని ఒక్కో ప్రాంతంలో పండుగ తేదీలు మారుతూ ఉంటాయి.రంజాన్ మాసం తొమ్మిదో నెలలో వస్తుంది.ఈ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనది.ఈ కాలంలో కఠినమైన ఉపవాస దీక్షల్లో ఉంటారు. తప్పనిసరిగా ఖురాన్ పఠిస్తారు.ఉపవాస దీక్షలు ఉండే వారు కచ్చితంగా రోజుకు ఐదు సార్లు నమాజ్ చేస్తారు.

దాన ధర్మాలు...పండుగ పూట నమాజ్‌కు ముందు పేదలకు ఇచ్చే దానాన్నే ఫితర్ అంటారు. అందుకే ఈ పండుగకు ఈద్–ఉల్–ఫితర్ అనే పేరొచ్చింది.ముస్లింలు ఉపవాస కాలంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కొన్నిసార్లు తెలిసి తెలియకుండా పొరపాట్లు జరుగుతుంటాయి.వాటి పరిహారం కోసం చేసే దానమే ఫితర్.ఇలా దానం చేయడం వల్ల పేదలు కూడా కొత్త బట్టలు ధరించి,మంచి ఆహార పదార్థాలను తీసుకునే అవకాశం ఉంటుంది.అందుకే ఈ పండుగ పూట గోధుమలు,తమ సంపాదనలో కొంత సొమ్మును దానం చేస్తారు.

జకాత్....ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం,జకాత్ అంటే దానం ఇవ్వడం.దీని వల్ల ప్రజల్లో త్యాగం, సానుభూతి,సహకారాలు పెరుగుతాయని నమ్ముతారు. అందుకే ప్రతి ఒక్క వ్యక్తి తాము సంపాదించిన సొమ్ములో ఎవరికైతే అవసరం ఉంటుందో వారికి కొంత దానం చేసి ఆదుకోవాలి. ముఖ్యంగా తమ దగ్గర ఉన్న ఆస్తి,బంగారం,వెండి,పంటలు,వ్యాపార సరుకులు,జంతువులు,పక్షులను కూడా లెక్కలేసి అందులో 2.5 శాతం దానం చేయాలి.ఇలా రంజాన్ మాసంలో జకాత్ చెల్లిస్తే శుభ ఫలితాలొస్తాయని ముస్లింలు నమ్ముతారు.



రంజాన్ మాసంలోనే....ఇస్లాం ప్రకారం,ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే ఖురాన్ గ్రంథం ఆకాశం నుంచి భూలోకంలోకి వచ్చింది రంజాన్ మాసంలోనేనీ ఈ మాసములో ఉపవాస దీక్షలతో తమ శరీరాన్ని,ఆత్మను శుద్ధి చేసుకోవాలనుకుంటారు.ఇలా చేయడం వల్ల కామ ,క్రోధ,లోభ,మోహ,మద, సంవత్సరాలపాటు అదుపులో ఉంటాయని నమ్ముతారు.అంతేకాదు రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష ఉండటం వల్ల అనేక విషయాలు అవగతమవుతాయి.మనో నిగ్రహమూ ఏర్పడుతుంది.ఆకలి విలువ ఏంటో తెలుస్తుంది.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఈద్ ఉల్ ఫితర్ 31 మార్చ్ న పండుగను జరుపుకోవాలని ప్రకటించారు.సోమవారం నాడు సూళ్లూరుపేట మన్నారుపోలూరు ఈద్గాలో భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ముస్లిం సోదరులు ఆ లింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకునారు.ఈ సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ చెంచు బాబు పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు.





# మాతృభాషలోని విద్యకు మంచి పునాదులు వేసుకోవాలి..



“ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ “

దొరవారిసత్రం గోపాల్: ఆంగ్ల భాష లో ప్రావీణ్యం ఉంటేనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందవచ్చు అన్నది అది ఒక అపోహ మాత్రమేనని, ఎవరి వారి మాతృభాషలో ప్రావీణ్యం ఉంటే అన్ని రంగాల్లో అభివృద్ధికి బాటలు వేసుకోవచ్చని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. సోమవారం బాపట్ల జిల్లా పరిధిలోని రేపల్లె చాట్రాగడ్డ వద్ద ఎస్ ఎన్ ఎ సరస్వతి విద్యా మందిర పునాది శంకుస్థాపనలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో కలిసి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ పాల్గొన్నారు. రాబోవు రోజుల్లో ఈ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందుతాయి అన్నారు. ఆంగ్ల భాష అనేది తప్పన సరి కాదని, ఎవరి వారి మాతృభాషలోనే విద్యాభ్యాసం సాగించే ఉన్నత అధికారులుగా, దేశ పాలకులుగా గుర్తింపు పొందిన వారిలో మోడీ, చంద్రబాబు లు నిదర్శనం అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలైన చైనా, డెన్మార్క్, జపాన్ వంటి దేశాల్లో ఆ దేశ భాషలోనే చదువు, సంభాషణలు కూడా కొనసాగుతున్నాయన్నారు. రామానుజాచార్యుల నుండి, అబ్దుల్ కలాం వరకు ప్రాముఖ్యత పొందిన వ్యక్తులు కూడా వారి మాతృభాషలోనే చదువు సాధించిన వారిని తెలిపారు. ఆంగ్ల భాష నేర్చుకోవడం తప్పు కాదు కానీ, మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వడంలో మాజీ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నుండి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు స్వభాషకు పరిపాలనలో కూడా ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా చంద్రయ్య కు సన్మానం...!నారాయణవనం మండలం



( : పుత్తూరు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వేపగుంట లో పనిచేస్తూ, PSHM గా పదవీ విరమణ చేయుచున్నటువంటి చంద్రయ్యకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు బి. తిరుమల రాజు పాల్గొన్నారు. అనంతరం MEO మాట్లాడుతూ, చంద్రయ్య 1984 మార్చిలో ఉద్యోగంలో చేరి పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ 2019 లో High School HM గా ప్రమోషన్ వచ్చిన చేరకుండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులతోనే ఈరోజు వరకు కూడాపనిచేశారు. తను నమ్మిన ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు న్యాయం చేసారు. సార్ చేత చదివినటువంటి విద్యార్థులు మంచి ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలియజేశారు. చంద్రయ్య వారి కుటుంబ సభ్యులు వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో సంతోషంగా , ఆరోగ్యంగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నా నని తెలిపారు.చంద్రయ్య పూర్వ సహ ఉపాధ్యాయులు గోవిందరాజులు మాట్లాడుతూ ఆదర్శ ఉపాధ్యాయుడు చంద్రయ్య అని ప్రశంసించారు.పదవీ విరమణ చేయు చంద్రయ్య గారు మాట్లాడుతూ నా యొక్క ఉపాధ్యాయ వృత్తిలో నేను విద్యార్థులతో ను ,సహ ఉపాధ్యాయులతోను, అధికారులతోనూ,ప్రజలతో కలిసి , ఎక్కడ కూడ ఒడిదుడుకులు లేకుండా ఉద్యోగ విరమణ చేస్తున్నానని సగర్వముగా తెలియజేస్తున్నానని తెలిపారు. MEO,ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు,విద్యార్థులు అందరూ కలసి చంద్రయ్య దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ గోవిందరాజులు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు,సంధ్య, వాసు, మోహన్ మణికంఠ వారితో పాటు వేపగుంట హైస్కూల్ ఉపాధ్యాయులు సూర్యనారాయణ, మోసెస్ సేవలను కొనియాడారు.వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో హాయిగా గడపాలి

– జిల్లా ఎస్పీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 31 : పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ గడపాలని,జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు.కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు.శాలువా, పూలమాలతో సత్కరించి సాదరంగా సాగనంపిన ఎస్పీ యం. రాజేష్ చంద్ర.సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి సోమవారం పదవీ విరమణ పొందుతున్న పి. భూమయ్య ఎస్సైని కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన్నారు. మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో భూమయ్య దంపతులకు జిల్లా ఎస్పీ పూలమాల శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రిమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, కామారెడ్డి జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండడానికి ఒకప్పటి సంఘవిద్రవశక్తులతో పోరాటంలో తనవంతు పాత్ర పోషించినందుకు అభినందనలు తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1989వ సంవత్సరంలో భూమయ్య పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 36 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి సోమవారం పదవి విరమణ పొందడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగిందన్నారు. ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి రివార్డ్ లతో గౌరవించిందని,. ఎస్సై భూమయ్య ని చివరగా జిల్లా ఎస్పీ మరియు సిబ్

# తెలంగాణ గురుకుల పాఠశాలల్లో..మరణ మృదంగం

ప్రతినిధి మార్చి 31 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గల గురుకుల విద్యాలయాలు విద్యార్థుల పాలిట మృత్యు కుహరాలుగా మారి మరణ మృదంగాన్ని మోగిస్తున్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో గురుకుల విద్యార్థులు అనారోగ్యంతో మృతి చెందుతుండగా, తాజాగా మరో విద్యార్థి మృత్యువాత పడ్డాడు. గురుకులాల్లో అందిస్తున్న కలుషిత ఆహారం విద్యార్థుల ప్రాణాలను హరిస్తున్నాయి. ఈ క్రమంలోనే మెదక్ జిల్లా సిర్గాపూర్ మండలం నల్లవాగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బాలుడు మృత్యువాత పడ్డాడు. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం చీలపల్లికి చెందిన దార నిఖిల్ కుమార్ (14) సిర్గాపూర్ మండలం నల్లవాగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా డు. నిఖిల్ గతవారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సరిగ్గా భోజనం చేయక పోవడంతో ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. దీంతో మార్చి 26 న పాఠశాల ప్రిన్సిపాల్ తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. పరుగు పరుగున వచ్చిన విద్యార్థి తల్లిదండ్రులు నిఖిల్‌ను ఆస్పత్రికి తరలించారు. అయితే విద్యార్థి పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి పలు ఆస్పత్రులకు నిఖిల్ తల్లిదండ్రులు తీసుకెళ్లారు. చివరికి హైదరాబాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం (మార్చి 28) మృతి చెందాడు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తమ కుమారుడు మృతి చెందాడని తల్లిదండ్రులు, బంధువులు విద్యార్థి మృతదేహంతో గురుకుల పాఠశాల ముట్టడికి యత్నించారు. ఈ క్రమంలో వారు రోడ్డుపైనే బైఠాయించి ధర్నాకు దిగారు. రూ.10 లక్షల ఎక్స్‌గ్రేసియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ ఆర్డీవో అశోక చక్రవర్తి ఘటనా స్థలానికి చేరుకుని ఆర్‌సీవో నిర్మలతో ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే విద్యార్థి అంత్యక్రియల కోసం రూ.50 వేలు అందజేసి, ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఇప్పటి వరకు గురుకులాల్లో చదువుతున్న 83 మంది విద్యార్థులు అనారోగ్యంతో మరణించడం బాధాకరం.



మా బలం - సామాన్యుడి బలం
RNI No: APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక





## వేసవిలో ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధమైన హోల్‌సమ్ ఎంటర్‌టైనర్ ''ఒక బృందావనం''

కంటెంట్ బాగుంటే చిన్న సినిమా, పెద్ద సినిమా నూతన తారలు, క్రేజ్ ఉన్న తారలు అనే తారతమ్యాలు ఉండవు. ఈ మధ్య కాలంలో కేవలం కంటెంట్‌తోనే సూపర్‌హిట్‌గా నిలిచిన చిత్రాలు చాలా ఉన్నాయి. తాజాగా ఆ కోవలోకి చేరే చిత్రమే ''ఒక బృందావనం''. నూతన నటీనటులు బాలు, షిన్నోవాలతో పాటు శుభలేక శుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూప లక్ష్మి, సాన్విత, కళ్యాణి రాజు, మహేంద్ర, డి.డి. శ్రీనివాస్ మరియు ఇతర సీనియర్ నటీనటులు ఈ చిత్రంలో నటించారు! బొత్స సత్య దర్శకత్వంలో కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ '' అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న చిత్రమిది. వినోదంతో పాటు మంచి అర్థవంతమైన సందేశాన్ని కూడా ఈ చిత్రంలో జోడించాం. నిర్మాణానంతర పనులు జరుపుకుంటోన్న మా చిత్రం ఆడియోను ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనే ప్రమోషన్స్‌ను కూడా మొదలుపెట్టి మీ ముందుకు ట్రైలర్‌ను తీసుకవస్తాం. తప్పకుండా కొత్తదనం కోరుకునే ఆడియన్స్‌కు మా చిత్రం తప్పకుండా నచ్చుతుంది' అన్నారు. సినిమాటోగ్రాఫర్ రాజ్ కె నల్లి, ఎడిటర్లు తమ్మిరాజు మరియు సంతోష్ కామిరెడ్డి ప్రతి ఫ్రేమ్‌ను మెరుగుపరిచారు మరియు సంగీత దర్శకులు సన్నీ మరియు సాకేత్ ఆహ్లాదకరమైన సౌండ్‌ట్రాక్‌ను అందించారు. చంద్రబోస్, రామజోగ్గై శాస్త్రి, శ్యామ్ కాసర్ల, శ్రీనివాస మౌళి మరియు కళ్యాణ్ చక్రవర్తి రాసిన సాహిత్యంతో, ఈ పాటలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటాయి.

## వెంకటేశ్ సరసన ఐశ్వర్య రాయ్?

తెలుగు చిత్రపరిశ్రమలో విక్టరీ వెంకటేశ్ క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. మాస్ యాక్షన్ అయినా.. అందమైన ప్రేమకథ అయిన అద్భుతమైన నటనతో అడియన్స్ హృదయాలు దోచేస్తుంటాడు వెంకీ. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఇప్పటివరకు వెంకటేశ్ నటించిన సూపర్ హిట్ చిత్రాల్లో ప్రేమించుకుందాం రా ఒకటి. డైరెక్టర్ జయంత్ సి.పరాన్జీ దర్శకత్వం వహించిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్టైంది. ఇందులో వెంకీ జోడిగా అంజలా ఝవేరి నటించిన సంగతి తెలిసిందే. వీరిద్దరి మధ్య వచ్చే ప్రేమ సన్నివేశాలు, ప్రతినాయకుడిగా జయప్రకాష్ రెడ్డి నటన ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అయితే ఈ సినిమాలో అంజలా ఝవేరి కంటే ముందు మరో హీరోయిన్ ను అనుకున్నారట. ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ బ్యూటీ ఐశ్వర్య రాయ్. అంతకుముందే ఫ్యామిలీ ఫ్రెండ్స్ ద్వారా ఐశ్వర్యతో జయంత్ కు పరిచయం ఉంది. దీంతో ఆమెను ఈ సినిమాలోకి తీసుకోవాలని అనుకున్నారట. ఇక ఇదే విషయాన్ని మూవీ టీంకు చెబితే వాళ్లు నో చెప్పారట. ఎందుకంటే అప్పటికే ఆమె నటించిన రెండు మూడు సినిమాలు ఫ్లాప్ కావడంతో ఆమెకు ఐరెన్ లెగ్ అన్న ట్యాగ్ వచ్చింది. అందుకే ఆమెను కథానాయికగా తీసుకోలేదని సమాచారం. దీంతో ప్రేమించుకుందాం రా సినిమాలో ఐశ్వర్య రాయ్ స్థానంలోకి అంజలా ఝవేరిని తీసుకుంది చిత్రయూనిట్. ఇదిలా ఉంటే..హిందీలో వరుస సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది ఐశ్వర్య రాయ్. ఆమె నటించిన చిత్రాన్ని సూపర్ హిట్ కావడంతో టాప్ హీరోయిన్ అయిపోయారు. ఆ తర్వాత నాగార్జున, జయంత్ కాంబోలో వచ్చిన రావోయి చందమామ సినిమాలో మాత్రం ఐశ్వర్య రాయ్ స్పెషల్ సాంగ్ చేశారు. ఐశ్వర్య తెలుగులో నటించిన ఏకైక సినిమా రావోయి చందమామ.





## ప్రదీప్ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ట్రైలర్ చూశారా?

తెలుగులో కొన్నేళ్ల పాటు పాపులర్ యాంకర్ గా కొనసాగిన ప్రదీప్ మాచిరాజు.. 30 రోజుల్లో ప్రేమించడం ఎలా? అనే సినిమాలో గతంలో హీరోగానూ నటించాడు. కానీ హిట్ కొట్టలేకపోయాడు. ఇప్పుడు యాంకరింగ్ ని పక్కనబెట్టి మరో మూవీలో హీరోగా నటించాడు. అదే 'అక్కడ అమ్మాయి ఇక్కడ అ?బ్బాయి'. తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్ బట్టి చూస్తుంటే సివిల్ ఇంజినీరింగ్ చేసిన ఓ కుర్రాడు.. ఊహించని విధంగ ఓ పల్లెటూరికి వెళ్తాడు. ఆ ఊరిలో ఎలాంటి అనుభవాలు ఎదుర్కొన్నాడు? ఇందులో హీరోయిన్ పాత్రేంటి? అనేది మిగతా స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్ లో కామెడీ పర్లేదనేలానే ఉంది. ఏ?ప్రిల్ 11న సినిమాను థియేటర్లలో రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రదీప్ సరసన దీపిక పిల్లి హీరోయిన్ కాగా.. నితిన్-భరత్ దర్శకులుగా పరిచయమవుతున్నారు. మరి ఈ సారైనా ప్రదీప్ హిట్ కొడతాడేమో చూడాలి?

## ఆ స్టార్ హీరోయిన్‌తో ప్రభాస్ పెళ్లి?

టాలీవుడ్‌లో రెబల్ స్టార్ పెళ్లి గురించి చర్చ ఇప్పటి నుంచి మొదలైంది కాదు. గత పదేళ్లుగా ఏదో ఒక సందర్భంలో ప్రభాస్ పెళ్లి ముచ్చట వినిపిస్తూనే ఉంటుంది. అలా మరోసారి ఇటీవలే ప్రభాస్ పెళ్లి లొల్లి మొదలైంది. ఓ ప్రముఖ వ్యాపారవేత్త కూతురిని ఆయన పెళ్లాడబోతున్నారని టాక్ వచ్చింది. కానీ ఈ విషయంపై ఆరా తీస్కే అదంతా ఒట్టి పుకారే తేలిపోయింది. ఈ విషయంపై ఆయన టీమ్ సైతం స్పష్టమైన సమాధానం ఇచ్చింది. అవన్నీ ఫేక్ వార్తలేనని కొట్టిపారేసింది. ఇక ప్రభాస్ అన్న పెళ్లి ముచ్చట వచ్చినప్పుడల్లా ఆ స్టార్ హీరోయిన్ పేరు కూడా వినిపిస్తుంది. ఎందుకంటే వీరిద్దరు జంటగా పలు సూపర్ హిట్ మూవీల్లో నటించారు. ఆమె మరెవరో కాదు.. టాలీవుడ్ అభిమానులు స్వీటీ అని పిలుచుకునే అనుష్క శెట్టి. వీరిద్దరూ పెళ్లి చేసుకుంటే చూడాలని ఎంతోమంది సినీ ప్రియులు ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీ ఇదేది అంత ఈజీగా అయ్యే పనిలా మాత్రం కనిపించడం లేదు. అందుకే ఓ నెటిజన్ వినూత్న ఆలోచనతో ఓ వీడియోను రూపొందించాడు. అది చూస్తే ఈ జంట ఇంత చూడముచ్చటగా ఉన్నారా? అంటూ కామెంట్స్ చేయకుండా ఉండలేరు. అంతలా ఎడిట్ చేసిన ఓ నెటిజన్ ఆ వీడియోను ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. ఇంతకీ ఆ వీడియో ఏంటో చూసేద్దాం పదండి. నెటిజన్ ఎడిట్ చేసిన ఫోటోలతో ప్రభాస్- అనుష్క శెట్టికి పెళ్లైనట్లు ఊహించుకుని ఓ వీడియోను రూపొందించాడు. పెళ్లి మాత్రమే కాదు.. ఈ జంటకు పిల్లలు పుడితే ఎలా ఉంటారో కూడా ఊహించి మరీ ఫోటోలు ఎడిట్ చేసిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. అలా ఎడిట్ చేసిన ఫోటోలు చూస్తే ప్రభాస్- అనుష్క జోడీ టాలీవుడ్‌లో సూపర్ హిట్‌గా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇంకెందుకు ఆలస్యం ఆ ఫోటోలు మీరు కూడా చూసి ఊహల్లో విహరించండి.






## ఫకీర్ బాబాగా మారిన సిద్ధు జొన్నలగొడ్డ..

### హైప్ పెంచేస్తున్న జాక్ రంజాన్ స్పెషల్ లుక్

డీజే టిల్లుతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ . ఈ క్రేజీ యాక్టర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టగా.. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ జాక్ SVCC 37 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రానికి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నాడు. చాలా రోజుల తర్వాత రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. సిద్ధు జొన్నలగడ్డ ఈ సారి ఫకీర్ బాబా అవతారమెత్తి.. తనదైన స్టైల్ గెటప్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. జాక్.. ఇది కేవలం ఒక పేరు కాదు.. ఇది ఒక వైబ్.. ఇంకా ఛేదించాల్సిన మిస్టరీ.. జాక్ టీం నుంచి అందరికీ ఈద్ ముబారక్ అంటూ షేర్ చేసిన లుక్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇప్పటికే షేర్ చేసిన జాక్ టైటిల్ లుక్ పోస్టర్‌లో సిద్ధు గన్స్ పట్టుకుని ఫుల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్‌ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. సిద్ధు జొన్నలగడ్డ మరోవైపు నీరజ కోన డైరెక్షన్‌లో తెలుసు కదా సినిమాలో కూడా నటిస్తున్నాడని తెలిసిందే. దీంతోపాటు టిల్లు 3 కూడా లైన్‌లో పెట్టగా.. దీనికి సంబంధించి నయా అప్‌డేట్ రావాల్సి ఉంది.